WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జనవరి 5, 2025 | సంపుటి - 21 | సంచిక 109 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

### ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన

- కోర్టుల్లో తెలుగులో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి4(నినాదం):** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృ భాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

▸▸తరువాయి2లో

## చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

### ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే

**హైదరాబాద్, నినాదం:** చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది.

02



## నిండు నిర్లక్ష్యం ఆగిన సమీకృతం

### ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌పై నీలి నీడలు

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయి అందుబాటులోకి వస్తే దూర ప్రాంతాలకు వెళ్లే తిప్పలు తప్పుతాయనుకున్న పరిసర ప్రాంత కుటుంబాలకు ఎదురుచూపులే మిగిలాయి. నిర్మాణ పనులపై అధికారులు, పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- రూ. 4 కోట్ల 50లక్షల అంచనా వ్యయం
- అర్ధాంతంగా నిలిచిపోయిన నిర్మాణం
- మూడేళ్లుగా 3వేల కుటుంబాల ఎదురుచూపులు
- చోద్యం చూస్తున్న అధికారులు

2

**భూపాలపల్లి, జనవరి 4 (నినాదం):** అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంపై నీలి నీడలు అలుముకున్నాయి. మూడేళ్ల క్రితం అట్టహసంగా నిర్మాణ పనులు మొదలుపెట్టినా ఏడాది తర్వాత అర్ధాంతంగా నిలిచిపోయాయి. పాలకులు, పాలన అధికారులు సదరు నిర్మాణంపై నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడేళ్లు కావస్తున్నా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం వెనుక కారణాలు ఏంటనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

**2022లో అప్పటి ఎమ్మెల్యేతో...**

భూపాలపల్లి జిల్లా మంజూరునగర్ ప్రాంతంలో సింగరేణి ప్రాంతీయ వైద్యశాల సమీపంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2022 మార్చి 4న అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు.. ఆరుగురు మృతి

**చెన్నై, నినాదం:** తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో భారీ పేలుడు సంభవించింది. సత్తూర్ సమీపంలోని పటాకుల ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. సమీపంలోని ఆరు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

2

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, నినాదం:** ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. రైతు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు.

## సీఎం రేవంత్ చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి



- కాళేశ్వరం గురించి ఏం తెలుసని వ్యాఖ్యలు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, జనవరి 4 (నినాదం):** అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 2లో..


## మహా ఘనుడు..

### డేటింగ్ యాప్ ద్వారా 700 మంది మహిళను మోసం చేసిన యువకుడు

**న్యూఢిల్లీ, నినాదం:** యూపీలోని నోయిడాకు చెందిన ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న తుషార్ సింగ్ బిస్త్ అనే 23 వ్యక్తి డేటింగ్ యాప్ ద్వారా సుమారు 700 మంది మహిళలను మోసం చేశాడు. మోడల్ అని చెప్పుకుంటూ అతను ఆ మోసాలకు తెగించాడు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసిన అతను.. గత మూడేళ్ల నుంచి ఓ కంపెనీలో టెక్నికల్ రిక్రూటర్‌గా చేస్తున్నాడు. అతని తండ్రి ఓ డ్రైవర్. తల్లి ఇంటికే పరిమితం. సోదరి గురుగ్రామ్‌లో పనిచేస్తుంది. తుషార్‌కు ఉద్యోగం ఉన్నా.. డబ్బు, మహిళల మీద మోజుతో సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. 2లో..



## పోలవరంతో భద్రాచలానికి ముప్పు



### ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం

- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, (నినాదం):** పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించా రు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు.

▸▸తరువాయి2లో

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణాలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, నినాదం:** వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. 2లో..

## మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

- వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు • మంత్రి సీతక్క వెల్లడి



**రంగారెడ్డి,జనవరి4(నినాదం):** సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. ▸▸తరువాయి2లో



## తమిళనాడులో జల్లికట్టు ప్రారంభం

### పోటీల్లో పాల్గొననున్న 600పైగా ఎద్దులు

**చెన్నై, జనవరి 4 (నినాదం):** తమిళనాడులో సంప్రదాయ జల్లికట్టు క్రీడలు మొదలయ్యాయి. తమిళనాడులో పొంగల్ పండుగ సందర్భంగా ఏటా జనవరిలో జల్లి కట్టు నిర్వహిస్తారు. పరుగెత్తే పశువులను పట్టుకుని నిలువరించేందుకు యువకులు ప్రయత్నిస్తారు. అలాగే గ్రౌండ్‌లో ఎద్దులను లొంగదీసుకుని వాటిపై ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడతారు.




## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడిరచారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కోఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## తమిళనాడులో జల్లికట్టు ప్రారంభం

తాజాగా పుదుక్కోట్టై జిల్లాలో జల్లికట్టు క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తచ్చన్‌కురిచిలో జరిగిన ఈ జల్లికట్టు క్రీడలో తిరుచ్చి, దిండిగల్, మనప్పరై, పుదుక్కోట్టై, శివగంగై జిల్లాల నుంచి దాదాపు 600కి పైగా ఎద్దులు పాల్గొన్నాయి. సుమారు 300 మందికిపైగా యువకులు ఎద్దులను నిలవరించేందుకు పోటీపడ్డారు. జల్లికట్టు ఉత్సవం..! తమిళనాడు రాష్ట్రంలో ఇది అనాదిగా వస్తున్న ఆచారం..! ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా తమిళనాడులో జల్లికట్టు ఉత్సవం జరుపుకుంటారు. జల్లికట్టు అంటే ఎద్దులను, కోడెలను బెదరగొట్టి ఒక మార్గం గుండా గుంపులుగా వదిలిపెడుతారు. గుంపులుగా పరుగులు తీస్తున్న ఎద్దులను యువకులు లొంగిదీసే ప్రయత్నం చేస్తారు. అలా లొంగదీసిన వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. జనవరి నుంచి మే 31 మధ్య సాధారణంగా 120కిపైగా జల్లికట్టు ఈవెంట్‌లు నిర్వహిస్తారు. ఈ సంప్రదాయ ఎద్దుల క్రీడలను చూసేందుకు తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తుంటారు.

## మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిరదని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.





# నిండు నిర్లక్ష్యం.. ఆగిన సమీకృతం

**మొదటిపేజీ తరువాయి**

రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో ఈ మార్కెట్ నిర్మాణ పనులను మొదలు పెట్టారు. అయితే అనతి కాలంలోనే పనులు చకచకా సాగి మార్కెట్ భవన నిర్మాణ పనులు స్లాబ్ లెవల్ వరకు జరిగాయి. కానీ అటుతర్వాత మాత్రం పనులు అర్ధాంతంగా ఆగిపోయాయి. దీంతో మార్కెట్ సదుపాయాల కోసం ఎదురుచూసే ప్రజల ఆశలు నిరాశే అయ్యాయి.

### మార్కెట్‌తో దూరభారం తగ్గుతుందని...

జిల్లా కేంద్రంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయితే దూరభారం తగ్గుతుందని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌కు అనుసందానంగా బీసీ కాలనీ, మిలీనియం క్వార్టర్స్, రామప్ప కాలనీ, మంజూరు నగర్ కలుపుకొని సుమారు 3, 500 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరంతా ప్రతిరోజు నిత్యావసర సరుకులు, కూరగాయలు ఇతర వస్తువులు కొనుగోలు చేయడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లి రావాల్సి ఉండేది. దీంతో అనేక వ్యయ ప్రయాసలతో ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తయితే దూరబారం తగ్గి ఉపయోగకరంగా ఉంటుందని ఆయా కాలనీల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వం మారడమే కారణమా..?

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి శంఖుస్థాపన చేశారు. ప్రభుత్వ సహాయంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. ప్రారంభంలో నిర్మాణ పనులు వేగవంతంగా జరిగినప్పటికీ, అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సైతం మారడంతోనే మార్కెట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మార్కెట్ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి అదికారులతో సమీక్ష జరిపి త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### త్వరగా పూర్తి చేయాలి..

బోయిన వెంకట్ స్వామి కార్మిక నేత



మార్కెట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. ప్రస్తుతం కూరగాయలు చికెన్ మటన్ కొనుగోలు చేయాలంటే కిలోమీటర్ల దూరం టూవీలర్లతో వెళ్లి రావడం ఇబ్బందిగా ఉంది. మార్కెట్ అందుబాటులో ఉంటే ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

### అన్ని వస్తువులు ఒకే చోట లభిస్తాయి...

బొమ్మకంటి పవన్ కుమార్ బీసీ కాలనీ



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభమైతే కూరగాయలు చికెన్ మటన్ వంటి వస్తువులు అన్నీ ఒకేచోట దొరుకుతాయి. ప్రజలకు సుదూరం వెళ్లి వచ్చే ఇబ్బందులు తప్పుతాయి. ఇప్పటికైనా మార్కెట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలి.

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

**మొదటిపేజీ తరువాయి**

కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు**

న్యూఢిల్లీ : చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢల్లీ సహ హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడిరది. దట్టమైన పొగమంచు కారణంగా ఢల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢల్లీవందే భారత్ ఎక్స్‌ప్రెస్ (22436) దాదాపు నాలుగు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడుస్తోంది. వారణాసి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 గంటలు, మరో న్యూఢల్లీవందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది గంటల 17 నిమిషాలు, ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏడు గంటలకు పైగా ఆలస్యంగా నడుస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢల్లీ, నోయిడా, గురుగ్రామ్, లక్నో, ఆగ్రా, కర్నాల్, ఘజియాబాద్, అమృత్‌సర్, జైపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

## కేటీఆర్‌పై కావాలనే తప్పుడు కేసులు

**రైతు భరోసా డైవర్టు కోసమే ఏసీబీ కేసు : జగదీశ్‌రెడ్డి**

సూర్యాపేట : రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో అతి చెత్త కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన కేసు తప్ప మరొకటి లేదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బడే బాయ్, చోటే బాయ్ కలసి ఏం పనులు చేస్తున్నారో ప్రజలు గమమనిస్తున్నారు. అయినా వీళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చినోడు తెలుసంట.. తీసుకున్నోడు తెలవదంట.. ఇది ఏం కేసో రేవంత్ రెడ్డికే తెలియాలి. తీసుకున్నోడు వచ్చి రేవంత్ రెడ్డిని కలిసిండు కాబట్టి ఆయనపై కేసు లేదు.. ఇందులో మొదటి నేరస్థుడు రేవంత్ రెడ్డి అందులో ఎలాంటి సందేహం లేదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టడానికి, రైతులను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్‌పై పెట్టిన కేసును ముందుకు తీసుకువస్తున్నాడని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ జాబితాను ఫైనాన్స్ సెక్రటరీ సంతకం పెట్టి విడుదల చేయాలి. రుణమాఫీ కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం అందరికీ రుణమాఫీ చేశామని చెబుతుండు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీకి ఎలాంటి నిబంధనలు పెట్టలేదు.. ఇప్పుడు నిబంధనలు పెడుతున్నారు. రుణమాఫీ విషయంలో రూ. 46 వేల కోట్లు అని చెప్పి రూ. 36 వేల కోట్లు కేటాయించి, రూ. 26 వేల కోట్లు క్యాబినెట్లో ఆమోదించి రూ. 18 వేల కోట్లను విడుదల చేసి 12 వేల కోట్లను మాత్రమే మాఫీ చేశారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్ తెచ్చిన ప్రతి అప్పుకు ఆస్తి ఉందని, సంవత్సర కాలంలో మీరు తెచ్చిన రూ. 1,28,000 కోట్లతో ఎక్కడైనా ఒకచోట ఒక్క ఆస్తి నిర్మాణమైన చేశారా చెప్పాలి.. కొత్త పథకం ఏమైనా ఇచ్చారా చెప్పాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మహా ఘనుడు..

ఓ యాప్ ద్వారా విపిన్ మొబైల్ నెంబర్ తీసుకున్న అతను, పాపులర్ డేటింగ్ యాప్‌ల్లో ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశాడు. బంబ్లీ, స్నాప్‌చాట్ లాంటి మీడియాల్లో అతను ఆ ప్రొఫైల్‌ను పెట్టాడు. ఇండియాకు విజిట్ చేస్తున్న అమెరికా ఫ్రీలాన్స్ మోడల్‌గా అతను ఐడీ క్రియేట్ చేశాడు. ఓ బ్రెజిల్ మోడల్ నుంచి చోరీ చేసిన ఫోటోలు, స్టోరీలతో అతను ఫేక్ ఐడీ సృష్టించాడు. 18 నుంచి 30 ఏళ్ల మధ్య మహిళల్ని అతను టార్గెట్ చేసేవాడు. తొలుత ఆ అమ్మాయిలను స్నేహితులుగా మార్చుకుని .. మోసాలకు పాల్పడ్డాడు. అమ్మాయిల నుంచి నమ్మకం గెలిచిన తర్వాత వారి ఫోన్ నెంబర్లు తీసుకునేవాడు. ఆ తర్వాత ఫ్రెండ్‌షిప్ పేరుతో రహస్య ఫోటోలు, వీడియోలను అడిగేవాడు. ఆ తర్వాత ఆ విజువల్స్‌ను అతను తన ఫోన్‌లో సేవ్ చేశాడు. తొలుత వ్యక్తిగత సంతోషం కోసం చేసినా.. ఆ తర్వాత అతను బెదిరింపులకు పాల్పడ్డాడు. తన వద్ద ఉన్న వీడియోలను చూపించి డబ్బు కోసం బెదిరించేవాడు. ఒకవేళ ఎవరైనా డబ్బులు ఇవ్వనని బెదిరిస్తే, అప్పుడు అతను ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేస్తానని బెదిరించేవాడు. బంబ్లీ డేటింగ్ యాప్‌లో 500 మంది , స్నాప్‌చాట్‌లో 200 మంది అమ్మాయిలతో చాటింగ్ చేసేవాడు. అయితే ఢల్లీ వర్సిటీ సెకండ్ ఇయర్ అమ్మాయిని సైబర్ మోసం చేసిన కేసులో అతను చిక్కాడు. బంబ్లీలో అతను అమెరికా మోడల్‌గా పరిచయం చేసుకున్నాడు. ఫ్రెండ్‌షిప్ చేసి ఆ తర్వాత వాట్సాప్, స్నాప్‌చాట్‌లో ప్రైవేట్ చాటింగ్ చేశాడు. బాధితురాలు వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు షేర్ చేసింది. వ్యక్తిగతంగా కలుసుకునేందుకు అతను ఇష్టపడలేదు. ఆ తర్వాత ప్రైవేటు వీడియోను పంపి డబ్బుల కోసం బెదిరించాడు. ఒకవేళ డబ్బులు ఇవ్వకుంటే లీక్ చేస్తానని హెచ్చరించాడు. బెదిరింపులు ఎక్కువ కావడంతో ఆమె తన పేరెంట్స్‌కు చెప్పింది. దీంతో వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసీపీ అరవింద్ యాదవ్ పర్యవేక్షణలో సైబర్ పోలీసులు ఓ బృందంగా మారి.. ఇంటెలిజెన్స్ ద్వారా తుషార్ కార్యకలాపాలను గుర్తించాడు. షాకార్‌పుర్‌లో రెయిడ్ చేసి అతన్ని అరెస్టు చేశారు. పోలీసులు తమ ఆపరేషన్‌లో ఓ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాంట్లో విపిన్‌తో లింకున్న డేటాను సేకరించారు. 13 క్రెడిట్ కార్డులు కూడా ఉన్నాయి. ఢల్లీకి చెందిన 60 మంది మహిళలతో జరిపిన వాట్సాప్ సంభాషణలను కూడా రికవరీ చేశారు. తుషార్‌కు చెందిన రెండు అకౌంట్లను సీజ్ చేశారు. ఒకదాంట్లో పేమెంట్స్ ఉన్నాయి.

## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు... ఆరుగురు మృతి

క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడిరచారు. ముగ్గురి మృతదేహాలను వెలికితీశామన్నారు. కాగా, గతేడాది అక్టోబర్‌లో కూడా తిరువూరు జిల్లాలోని ఓ పటాకుల గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. వారిలో 9 నెలల చిన్నారి కూడా ఉన్నది. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు ధాటికి 10 ఇండ్లకుపైగా ధ్వంసమయ్యాయి. పేలుడు శబ్దానికి ప్రజలు భయంతో పరుగులు తీశారు.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడిరచారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం–కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడిరచారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడిరచారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.



MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు భౌతికముగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | శ్రావణ్ వేముల, వినోధ వేముల & శైలేష్ కుమార్ మాచర్ల/ NLAP0112001627/ ఖమ్మం | నల్గొండ జిల్లా-508211, నకిరేకల్ తాలూకా, నోముల, నోముల రెవెన్యూ గ్రామంలో సర్వే నెం. 216/3 | 09-06-2023 &Rs.3,77,365/- | 03-01-2025 |
| 2. | శంకర్ కొరుపు, శైలజ చిట్టిమల్ల & నర్సింహా నిమ్మల/ NLAP0111007292/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-508205, నల్గొండ, కట్టంగూర్ పోస్ట్, స్కూల్ దగ్గర, కట్టంగూర్ మండలం, అయితిపాముల గ్రామం, రసూల్‌గూడెం, ఇ.నెం. 14-34. | 16-08-2023 & Rs.3,09,909/- | 03-01-2025 |
| 3. | హేమలత ఆవుల, నర్సింహా ఆవుల & సత్యనారాయణ దాసరి/ NHL01110012732/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-508254, నల్గొండ, ఎస్‌ఓ నార్కెట్‌పల్లి పోస్ట్, తెలంగాణ, నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, అక్కెనపల్లి గ్రామం, చిన్న తుమ్మలగూడెం, ఇ.నెం. 3-100 | 22-02-2024 & Rs.3,53,416/- | 03-01-2025 |

తేది: 05 జనవరి, 2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: వరంగల్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NHL0072 0009440 | కొలిపాక సాయి కిరణ్, కొలిపాక శ్రీదేవి & కొలిపాక అశోక్ | తెలంగాణ, పిన్-506331, వరంగల్, తిమ్మాపేట్ పోస్ట్, నర్సంపేట, వాటర్ ట్యాంక్ దగ్గర, వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, తిమ్మంపేట్ రెవెన్యూ గ్రామంలోని ఇ.నెం. 1-65/1 గల యావదాస్తి. | 26-11-2024 | Rs. 998159/- | Rs. 3114311/- & Rs. 778578/- | 09-01-2025 | 04.02.2025న మ॥ 3.00 గం॥ల వరకు |

**వేలం ప్రదేశము:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం. 1-8-525/ఎ, సాయి ఆర్కేడ్, బస్టాండ్ రోడ్ హన్మకొండ, వరంగల్ పిన్-506001. **నియమ నిబంధనలు:** **(1)** వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. **(2)** విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. **(3)** విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లయిములకు హక్కు లేదు. **(4)** ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. **(5)** సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. **(6)** ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. **(7)** ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. **(8)** ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్ముటకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 05.01.2025, ప్రదేశము: వరంగల్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


# గ్రేటర్ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 4 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గ వారీగా మంజూరు చేసిన నేపథ్యంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ముమ్మరంగా కొనసాగిస్తుందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను మాత్రమే సర్వే చేయాలని నిర్దేశించిన నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో 10 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, రెవెన్యూ జిహెచ్ఎంసి ఉద్యోగులు సిబ్బందితో ఇంటింటి సర్వే చేస్తూ వివరాలను సేకరిస్తున్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు అందేలా మరియు సొంత జాగా ఉన్న వ్యక్తులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అలాగే ప్రజలందరూ సర్వేకు సహకరించాలని మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. తార్నాక పరిధిలో సర్వేను వేగవంతం చేస్తూ వివరాలను త్వరగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, బిల్ కలెక్టర్లు, యు సి డి, ఆపరేటర్లు మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు





**హైదరాబాద్, జనవరి 4 (నినాదం న్యూస్):** నూతన సంవత్సరం 2025 సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో, అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


Bank of India BOI — **హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పోస్ట్ బాక్స్ నెం.134, నెం. 5-8-659, అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001, ఎపి, టెలీ నెం. 23203478, 23204117

**డిమాండ్ నోటీస్**

**దిగువ వారికి, శ్రీ లక్ష్మణ్ సెరిపల్లి**, ఫ్లాట్ నెం 149/సి, శ్రీనివాస్ నగర్, చింతల్, హెచ్ఎంటి టౌన్‌షిప్, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 500054, తెలంగాణ. సంప్రదించు నెం: 7095370111
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
మీ అభ్యర్ధన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని **రూ.45,00,000/-**. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం రూ. |
|---|---|---|
| గృహ రుణము (860075110000415) | Rs. 45,00,000/- | రూ.46,40,617.00/- + నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున సాలుకు 9.00% వంతున తదుపరి వడ్డీ + 31.05.2024 నుండి 2% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు, బ్యాంక్‌చే వెచ్చించిన ఖర్చులు వగైరా. |
| మొత్తం | Rs. 45,00,000/- | |

**2.** బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి క్రింద, కుత్బుల్లాపూర్ గ్రామం మరియు మండలం, ఫేజ్-2, పద్మానగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 93, 94, 96, 99, 102, 107 & 109 (బ్లాక్ నెం.49 క్రింద కవర్ చేయబడి ఉన్నది) లలోని మొత్తం 400 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 40 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1175 చ.అ.లు (కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో ఫ్లాట్ కలిగి ఉండి, స్టిల్ట్ + 5 అప్పర్ అంతస్తులు కలిగిన "పద్మ ప్రైడ్ అపార్ట్‌మెంట్"లోని 2వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం.
**3.** సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **28-06-2024** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినాము.
**4.** పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు **రూ.46,40,617.00/- + నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున సాలుకు 9.00% వంతున తదుపరి వడ్డీ + 31.05.2024 నుండి 2% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు, బ్యాంక్‌చే వెచ్చించిన ఖర్చులు వగైరా** బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
**5.** బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
**6.** పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
**7.** సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
**8.** పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
**9.** పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
**10.** బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 16.12.2024, ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్



Bank of India BOI — **హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పోస్ట్ బాక్స్ నెం.134, నెం. 5-8-659, అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001, ఎపి, టెలీ నెం. 23203478, 23204117

**డిమాండ్ నోటీస్**

**దిగువ వారికి, 1. ఎంఎస్. మాధాది సరిత రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి మాధాది,** రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. 102 మొదటి అంతస్తు విజన్స్ మధుబన్ ఫ్లాట్ నెం. 9 ఇం.నెం: 1-89/ఎ/9, సర్వే నెం: 28,29 & 30 మాదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి, తెలంగాణ- 500081. **2. ఎంఎస్. మాధాది సరిత రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి మాధాది** ఇం.నెం. 16-11-20/12/3 సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ తెలంగాణ-500036.
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
మీ అభ్యర్ధన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని **రూ.1,44,00,000/- (ఒక కోటి నలభై నాలుగు లక్షలు మాత్రమే)**. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం రూ. |
|---|---|---|
| గృహ రుణము 860075110000435 | Rs.1,44,00,000/- | రూ.1,46,09,220.79 (ఒక కోటి నలభై ఆరు లక్షల తొమ్మిది వేల రెండు వందల ఇరవై మరియు డెబ్బై తొమ్మిది పైసలు) + సాలుకు 9% వంతున 01.12.2024 నుండి లెక్కించని వడ్డీ + నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా + చార్జీలు. |
| మొత్తం | Rs.1,44,00,000/- | |

**2.** బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
షెడ్యూల్-"ఎ" ఆస్తి: రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, మాధాపూర్ గ్రామం వద్ద ఉన్న 800 చ.గ.లు లేదా 668.80 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 28, 29 మరియు 30 లలోని ఇం.నెం. 1-89/ఎ/9 గల ప్లాట్ నెం.9 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33 అ.ల రోడ్డు, దక్షిణం: పొరుగువారిది, తూర్పు: పొరుగువారిది, పడమర: ప్లాట్ నెం.10.
షెడ్యూల్-"బి" ఆస్తి: రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, మాధాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 28, 29 మరియు 30 లలోని ఇం.నెం. 1-89/ఎ/9 గల ప్లాట్ నెం.9 పై నిర్మించబడిన "విజన్స్ మధుబన్"గా పిలువబడే అపార్ట్‌మెంట్స్‌లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో వరుసగా రెండు కార్ పార్కింగ్ నెం.లు 14 & 15 మరియు 800 చ.గ.లలోని 81 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు 2085 చ.అ.లు సూపర్ బిల్టప్ ఏరియా (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియాలు, కారిడార్‌లు, బాల్కనీలు, స్టైయిర్‌కేస్‌లు వగైరాతో కలుపుకొని) కలిగిన మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.102 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు స్టైయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.
**3.** సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **30-11-2024** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినాము.
**4.** పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు **రూ.1,46,09,220.79 (ఒక కోటి నలభై ఆరు లక్షల తొమ్మిది వేల రెండు వందల ఇరవై మరియు డెబ్బై తొమ్మిది పైసలు)** మరియు సాలుకు 9% వంతున 01.12.2024 నుండి లెక్కించని వడ్డీ + నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
**5.** బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
**6.** పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
**7.** సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
**8.** పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
**9.** పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
**10.** బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 02.12.2024, ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్


# ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు

- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, జనవరి 04( నినాదం న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో నిర్మించే సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం (42) మంది లబ్దిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం (64) మంది లబ్దిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి పేదల కుటుంబంలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్ల కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేశామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రైతులు, యువకులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ హైదరాబాద్ పర్యటన



**హైదరాబాద్, జనవరి 4 (నినాదం న్యూస్):** ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జె. హుస్సేన్ నాయక్ శనివారం ఎస్బీఐ బీబీనగర్ శాఖను సందర్శించారు. ఈ సందర్భంగా నార్త్ వెస్ట్-1 జనరల్ మేనేజర్ రవి కుమార్ వర్మతో పాటు బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ వర్మ కస్టమర్ సేవ పట్ల ఎస్బీఐ నిబద్ధతను వారికి వివరించారు. కాంటాక్ట్ సెంటర్, వాట్సాప్ బ్యాంకింగ్, సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమాల వంటి బ్యాంకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ఇటీవల కాలంలో మోసగాళ్ళు ప్రయత్నించిన డిజిటల్ అరెస్ట్ నుండి ఎస్బీఐ ఉద్యోగులు అమాయక కస్టమర్లను ఎలా కాపాడారో వారికి వివరించారు. అనంతరం నాయక్ మరియు వర్మ సంయుక్తంగా 69 స్వయం సహాయక బృందాలలోని వివిధ సభ్యులకు రూ.10 కోట్ల రుణాల పంపిణీ జరిగిన ఎస్హెచ్జీ కస్టమర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. గంగాధర్ రావు స్వయం సహాయక బృందాలకు ఎస్బీఐ చేస్తున్న ఆర్థిక సహాయాన్ని మరియు సకాలంలో తిరిగి చెల్లించడంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ల ప్రయత్నాలను అభినందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, బీబీనగర్ శాఖలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలుడికి ?20 లక్షల (రూపాయలు ఇరవై లక్షలు) వ్యక్తిగత ప్రమాద బీమా క్లెయిమ్ సెటిల్మెంట్ చెక్కును అందజేశారు. ఎస్బీఐ తన కస్టమర్ల కోసం వ్యక్తిగత ప్రమాద బీమా పథకం క్రింద బాలుడి తల్లి రూ. 20,00,000/- బీమా చేయించుకుందని, దాని ద్వారా ఈరోజు బాలుడికి భీమా ఆర్థిక సహాయం అందించిందని, దీని వార్షిక ప్రీమియం రూ. 1,000/- మాత్రమేనని వర్మ తెలిపారు. అనంతరం ప్రసంగించిన నాయక్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్హెచ్జీ లలోని సభ్యులు అందరూ పీఎం పథకం కింద తమను తాము బీమా చేయించుకోవాలని మరియు వివిధ సామాజిక భద్రతా పథకాల గురించి గ్రామస్తులలో అవగాహన పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టచర్యలు

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**ఖమ్మం, జనవరి 04(నినాదం న్యూస్):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.

రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకునిరావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్‌లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సంపాదకీయం

# ఎదురుదాడి రాజకీయాలు !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచి పెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థితిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.



# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

## బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం
## స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

**హైదరాబాద్ :**

బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మిటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ–బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు– మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ–బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు–శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ– బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచి చూడాల్సిందే.

# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి



## ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి
## తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు
## ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ

న్యూఢిల్లీ :
కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ధి పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిరదంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

# ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు



పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

(ఆధ్యాత్మిక చింతన)

# వామన అవతారంలో భద్రాద్రి రాముడు


భద్రాచలం :

భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఐదో రోజైన శనివారం వామన అవతారంలో సీతారాములు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహానివేదన అనంతరం తిరువీధి సేవ నిర్వహించారు. కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న గోదావరిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. జనవరి 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. దీంతో ఈ నెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు. కాగా, నాలుగో రోజైన శుక్రవారం నరసింహావతారంలో రామయ్య దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నిత్యకల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజాధికాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు. తర్వాత మిథిలా స్టేడియానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు.



# 6 నుంచి 8వ తేదీ వరకు చిత్తూరులో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన

**అమరావతి, జనవరి4 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు చంద్రబాబు జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 6 నుంచి 8 వరకు చిత్తూరు జిల్లాలో సీఎం పర్యటన సాగనుంది. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. అలాగే డ్వాక్రా సంఘాలతో సమావేశంకానున్నారు. పలు ప్రారంభోత్సవాలు, యువతతో సమావేశాలు నిర్వహించనున్నారు సీఎం. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవీడియన్ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రకృతి వ్యవసాయం విజన్‌లను ప్రారంభిస్తారు. అనంతరం స్వర్ణకుప్పం విజన్ 2029 పై చర్చించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు అగారాం కొత్తపల్లి గ్రామానికి వెళ్లి డ్వాక్రా సంఘాలతో సీఎం మాటామంతి నిర్వహించనున్నారు. 2:30 గంటలకు



నడిమూరు గ్రామంలో సౌర విద్యుతీకరణ కార్యక్రమం ప్రారంభం అనంతరం స్థానిక యువతతో ఇష్టాగోష్టిలో పాల్గొటారు. అనంతరం సిగాల పల్లెకు చంద్రబాబు చేరుకుంటారు. సాయంత్రం 5:30 గంటలకు ద్రవీడియన్ యూనివర్సటీ ఆడిటోరియంలో పార్టీ క్యాడర్‌తో సమావేశం అవుతారు. రాత్రి 7:30 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు బస చేయనున్నారు. 7న ఉదయం 10 గంటలకు కుప్పం టీడీపీ ఆఫీసుకు సీఎం చేరుకుంటారు. అక్కడ జన నాయకుడు సెంటర్‌ను సీఎం ప్రారంభిస్తారు. అనంతరం ప్రజల నుంచి అర్జీల స్వీకరించనున్నారు. మధ్యహ్నం 12:30 గంటలకు కంగుండి గ్రామానికి వెళ్లనున్న సీఎం.. శ్యామన్న విగ్రహన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. మధ్యహ్నం 1:30 గంటలకు కుప్పం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు చంద్రబాబు వెళ్తారు. మధ్యహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకూ మథర్ డెయిరీ, శ్రీజా మహిళా పాల సేకరణదారుల సంస్థను సీఎం చేతుల మీదుగా ప్రారంభంకానుంది. ఎన్టీఆర్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, కాడా కమండ్ కంట్రోల్ రూం, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం హాజరుకానున్నారు. ఐఐటీ కాన్పూర్‌తో అవగాహన కుదుర్చుకుని కుప్పాన్ని నెట్ జీరో నియోజకవర్గంగా మార్చే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనున్నారు. మహిళా శక్తి భవన్‌లో ఏలీప్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నారు. సీఈవో బిగ్ బాస్కట్, ఎన్డీడీపీ చైర్మన్‌లతో సమావేశం అవుతారు. సాయంత్రం 4:45 గంటలకు కుప్పంలోని తమ నివాసానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. సాయంత్రం 6 గంటలకు ద్రవీడియన్ యూనివర్సిటీలో అకడమిక్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు..అధికారులతో అక్కడే సమావేశం అవనున్నారు. రాత్రికి కుప్పం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌తో రెండవ రోజు చంద్రబాబు బస చేయనున్నారు. తిరిగి ఎనిమిదివ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

# వ్యవసాయంలో యాంత్రీకరణ అవసరం

- **వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు**

**గుంటూరు, జనవరి 4(నినాదం న్యూస్) :** వ్యవసాయంలో యాంత్రికరణ అవసరమని వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. గుంటూరు విజ్ఞాన్ యూనివర్శిటీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వ్యవసాయంపై కనీస దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. యాంత్రికరణను ప్రోత్సాహిస్తామని వెల్లడించారు. డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయ రంగంలో ప్రవేశపెడతామని తెలిపారు. వ్యవసాయంలో భూసార పరీక్షలు అవసరమన్నారు. భూసార పరీక్షలకు కూడా ఆధునిక టెక్నాలజీ వచ్చిందని.. సేంద్రీయ వ్యవసాయ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయం ప్రకృతి విపత్తులను తట్టుకుంటుందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని. వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో రైతులకు అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు అన్నారు. రైతులకు ఉపయోగపడేలా విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయలో యాంత్రికరణ అవసరమన్నారు. సాంకేతికతను జోడించి వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలని



సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కవ లాభాలు వచ్చేలా వ్యవసాయం చేయాలని అన్నారు. నూతన విధానాలతో వ్యవసాయ సాగు చేయాలని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయల సూచనలు చేశారు. కాగా.. గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివర్శిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు పురస్కారాలు ప్రధానం చేశారు. రైతు నేస్తం ఫౌండేషన్ - విజ్ఞాన్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. మొత్తం 250 మంది రైతులకు పురస్కారాలు వరించాయి. మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రైతులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడితో పాటు ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య , రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రాజకీయాలకు దూరంగా ఉండండి

- **ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**
- **లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేశ్**

**విజయవాడ, జనవరి4 (నినాదం న్యూస్) :** విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కెరీర్ లక్ష్యంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ఎంపీ శివనాథ్, బొండా ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లోకేశ్ మాట్లాడారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని.. మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా



ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. 'మంగళగిరిలో 2019లో నేను ఓడిపోయాను. కానీ పట్టుదలతో పరిశ్రమించి రికార్డుస్థాయి మెజారిటీతో గెలిచాను. జీవితంలో గెలుపు ఓటములు సహజం. పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. అందుకే ప్రముఖుల పేర్లతో పథకాలు ప్రారంభించాం. సమానత్వం విద్యార్థి దశ నుంచే ప్రారంభం



కావాలి. పుస్తకాల్లో ఆటలకు పురుషుల బొమ్మలు, ఇంటి పనులకు బాలికల బొమ్మలు ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లో ఈ అసమానతలను తొలగించాలని అదేశించాను' అని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండగా గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు జూనియర్ కళాశాలల్లోనూ అమలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంటర్ కళాశాలల్లో నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు జూనియర్

## చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

**- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే**

**హైదరాబాద్, జనవరి4 (నినాదం న్యూస్) :** చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## తిరుమలలో ఏకాదశి ఏర్పాట్లు

**- మైసూర్ తరహాలో లైటింగ్ ముస్తాబు**

**తిరుమల,జనవరి4 (నినాదం న్యూస్) :** వైకుంట ఏకాదశి సందర్భంగా ఈనెల 10 నుంచి తిరుమలలో ప్రారంభం కానున్న వైకుంఠ ద్వారా దర్శనానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముందెన్నడూ లేనివిధంగా 9 రోజుల పాటు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేయడంతో సామాన్య భక్తులకు పాటు సులభతరంగా వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈసారి ప్రసిద్ధ మైసూర్ దసరా ఉత్సవాలలో పుష్ప,విద్యుత్ దీపాలంకరణలు అందించే మైసూర్ నిపుణులు తిరుమల, తిరుపతిలలో విద్యుత్ , ప్రత్యేకమైన పౌరాణిక పాత్రలతో కూడిన పూల అలంకరణలు ఏర్పాటు చేయనున్నారు. ఏకాదశి పర్వదినంపై మాస్టర్ డాక్యుమెంట్‌ను రూపొందించారు. ఇది ప్రస్తుత భవిష్యత్తు సంవత్సరాలకు అవసరాలకు అనుగుణంగా పనిచేసేందుకు టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుపతి , తిరుమలలో ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ, శ్రీవారి ఆలయంలో కైంకర్యాల నిర్వహణ, భక్తుల భద్రత, దర్శనం, వసతి, పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నప్రసాదం, ఇతర ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, ఐటీ జీఎం శేషారెడ్డి, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విమర్శలు చేస్తే తప్పుడు కేసులు

**- టిడిపి కూటమి ప్రభుత్వంపై కాకాణి విమర్శలు**

**నెల్లూరు,జనవరి4(నినాదం న్యూస్) :**టీడీపీ ఎమ్మెల్యేలను విమర్శించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ తీరును, ముఖ్యంగా ఎమ్మెల్యేలను విమర్శించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ తీరును మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే నెల్లూరు జిల్లా ఎస్.పి. తన విధులకు కాస్త దూరంగా ఉంటున్నాడని, వెంకటాచలం మాజీ జెడ్పిటిసి వెంకట శేషయ్య యాదవ్ పై శ్రావణి అనే మహిళ ఫిర్యాదు చేయించి తప్పుడు కేసు నమోదు చేయించారన్నారు. ఆ కేసులో శ్రావణి తన వద్ద ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించుకున్నట్లు పేర్కొందని తెలిపారు. కానీ, మెటీరియల్ ఏవిడెన్స్ ఉందని చెబుతూ.. మళ్లీ ఆ రిమాండ్ రిపోర్ట్ ను మార్చి తీసుకెళ్లారని అన్నారు. కొవ్వురూలో స్టాంపు వెండర్ లోక్ నాథ్ సింగ్ నుంచి కొనుగోలు చేశారని ఆయన అన్నారు. ఆయన పాత తేదీని వేసి స్టాంప్స్ ను శ్రావణికి విక్రయించారని, తేదీలు మార్చినట్లు కోవూరు సబ్ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా ఇచ్చిన వివరాలు ఉన్నాయని అన్నారు. న్యాయ వ్యవస్థను పోలీసులు తప్ప దోవ పట్టించారన్నారు. జిల్లా ఎస్.పి. విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఘటనా స్థలానికి రాకుండానే నివేదిక ఇచ్చారని అన్నారు. ఇలాంటి కేసులకు వైసీపీ నేతలు భయపడరని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్కలు సరిచేస్తామని అన్నారు. సోమిరెడ్డి చేసిన అవినీతిని వెంకట శేషయ్య ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన అన్నారు. నాపై వేదయపాలెం స్టేషన్ లో ఒక కేసు పెట్టారని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడనన్నారు. 2029 వరకూ నన్ను అరెస్టు చేసి జైలులో పెట్టినా.. ఆక్కడ నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తా అని వ్యాఖ్యానించారు.

# విశాఖలో నేవీడే విన్యాసాలు

**- తిలకించిన సిఎం చంద్రబాబు**

**విశాఖపట్నం, జనవరి4 (నినాదం న్యూస్) :** 'నేవీ డే' సందర్భంగా విశాఖలోని ఆర్కే బీచ్‌లో భారత నౌకాదళ వాయువిభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. విన్యాసాల్లో భాగంగా భారత నౌకాదళ పాటవం, పరాక్రమం ప్రదర్శించారు. దాదాపు 8వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో జాతీయ జెండా, నేవీ జెండాను ఎగురవేసి ఆహుతులను ఆశ్చర్యపర్చారు. సాగర తీరంలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్లు, ట్యాంకర్లు సందడి చేశాయి. ఉగ్రవాదుల నుంచి బంధీలను రక్షించే క్రమంలో యుద్ధ విన్యాసాలు, సముద్రంలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల సాయంతో రక్షించే విధానం ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆకట్టుకుంది. సముద్రంలో బంకర్ పేలుళ్లు అబ్బురపరిచాయి. నేవీ డే విన్యాసాలను తిలకించేందుకు వచ్చిన నగరవాసులతో సాగర తీరం జనసంద్రంగా మాం

### ప్రభుత్వాన్ని కూల్చేందుకు

# బీఆర్ఎస్ కుట్రలు

- **ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి4 (నినాదం న్యూస్) :** ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల్గ÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ



జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# బెదిరించి టీడీపీ సభ్యత్వాలు నమోదు

**విశాఖపట్నం, జనవరి 4(నినాదం న్యూస్) :** టీటీడీ సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పలు విమర్శలు గుప్పించారు. ముచ్చెర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బెదిరించి, మభ్యపెట్టి ప్రజల నుంచి టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. ఆ గ్రామంలో టీడీపీ తప్ప వేరేపార్టీలు లేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యత్వంపై దొంగలెక్కలు చెబుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే వారి ఆధార్ కార్డులు తీసుకుని సభ్యత్వాలు నమోదు చేశారని విమర్శించారు. ముచ్చెర్ల గ్రామంలో వందకు వంద శాతం టీడీపీ సభ్యత్వం నమోదు అనేది పచ్చి అబద్ధం అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గ్రామంలో 1400 మంది ప్రజలు టీడీపీ సభ్యత్వం నమోదయిందని చెప్తున్నారని.. కొన్ని చోట్ల బెదిరించి సభ్యత్వం నమోదు చేశారని ఆరోపించారు. ముచ్చెర్ల గ్రామంలో వైఎస్ఆర్సీపీ బలంగా ఉంది..ఈ గ్రామంలో వైసీపీతో పాటు జనసేన, బీజేపీ పార్టీలు లేవా అని ప్రశ్నించారు. ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ వైసీపీ గెలుచుకుందన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి టీడీపీ నేతలు ప్రజలు వద్ద నుంచి ఆధార్ కార్డులు తీసుకొని టీడీపీ సభ్యత్వం నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. 100 శాతం సభ్యత్వం జరిగిందని మంత్రి లోకేష్ ముచ్చెర్ల గ్రామానికి ఎలా వస్తారని ప్రశ్నించారు. ముచ్చెర్ల గ్రామంలో 600 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టేసే ప్రయత్నంలో భాగంగా సభ్యత్వంపై దొంగ లెక్కలు చెబుతున్నారంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు టీటీడీ లెటర్ అమ్ముకునే స్థితికి హోంమంత్రి అనిత పేషి చేరుకుందని విమర్శించారు అమర్నాథ్. సనాతన ధర్మం గురించి మాట్లాడే నాయకులు టీటీడీ లెటర్ గురించి ఏమీ చెపుతారని ప్రశ్నించారు. మంత్రులు నెల వారీగా వసూళ్లు చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ ఆరోపణలు గుప్పించారు.

# ఎట్టకేలకు బాలికల ఆచూకీ లభ్యం

- **ఉచిత బస్సు కావడంతో సరదాగా షికార్లు**
- **సెల్‌ఫోన్ ఆధారంగా ఆచూకీ గుర్తింపు**


**నిజామాబాద్,జనవరి4 (నినాదం న్యూస్) :** అదృశ్యమైన నవీపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినుల ఆచూకీ ఎట్టకేలకు లభించింది. సెల్‌ఫోన్ ఆధారంగా వారిని గుర్తించారు. దీంతో తల్లిదండ్రుడు ఊపిరి పీల్చుకున్నారు. ఉచిత ప్రయాణం కావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కిన బాలికలు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో చక్కర్లు కొట్టారు. ఓ విద్యార్థిని వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా వారిని ట్రాక్ చేసిన పోలీసులు ఎట్టకేలకు కేసును ఛేదించారు. వారిని సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, ఒకేసారి బాలికలు తప్పిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేసును సవాల్‌గా తీసుకున్న నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ చాకచక్యంగా పరిష్కరించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థినిలు స్థానికంగా ఉన్న బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. నూతన సంవత్సరం కావడంతో పలు ప్రాంతాలకు వెళ్లి చూసొద్దామని ఆ ముగ్గురు స్నేహితురాళ్లు ఎ÷-లాన్ చేశారు. అనుకున్నదే తడవుగా ఈనెల 2న(గురువారం) ఉదయం పాఠశాలకు వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుంచి వచ్చేశారు. ఆ తర్వాత పాఠశాలకు వెళ్లకుండా బోధన్ బస్సు ఎక్కి వెళ్లిపోయారు. అయితే స్కూల్‌కి రాకపోవడంతో పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. ఉదయాన్నే బయలుదేరి పాఠశాలకు వచ్చారని తల్లిదండ్రులు చెప్పగా.. ఇక్కడికి రాలేదంటూ వారు సమాధానం ఇచ్చారు. మేరకు బాలికల కోసం వారివారి తల్లిదండ్రులు తీవ్రంగా గాలించారు. గురువారం సాయంత్రం వరకూ వారి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు బాలికల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు విద్యార్థులు పలు ప్రాంతాలను చుట్టేసేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడుకున్నారు. ముందుగా వారు నవీపేట నుంచి బోధన్ వెళ్లారు. అనంతరం బోధన్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం నవీపేటకు చేరుకున్నారు. అయితే మళ్లీ వాళ్లు ఆటోలో నిజామాబాద్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఓ బాలిక మాత్రం తాను రానని చెప్పి ఇంటికి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆ విద్యార్థిని తన స్నేహితురాళ్లకు ఫోన్ చేసింది. తాము నిజామాబాద్‌లో ఉన్నట్లు చెప్పగా తిరిగి అక్కడికి వెళ్లిపోయింది. అయితే బాలిక అక్కడికి వెళ్లే సరికి మిగతా ఇద్దరూ అక్కడ లేరు. దీంతో విద్యార్థిని నిజామాబాద్ బస్టాండ్‌లోనే ఉండిపోయింది. అప్పటికే వీరి కోసం గాలిస్తున్న పోలీసులకు ఈ చిన్నారి కనిపించింది. వెంటనే ఆమెను రక్షించి అసలేం జరిగిందంటూ ఆరా తీశారు. దీంతో జరిగిన విషయం పోలీసులకు చెప్పింది. బాలిక ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా ఇద్దరి కోసం పోలీసులు గాలించారు. ఓ విద్యార్థిని వద్ద సెల్ ఫోన్ ఉన్నట్లు తెలుసుకుని దాన్ని ట్రాక్ చేశారు. దీంతో వారు కరీంనగర్ నుంచి నిజామాబాద్ వస్తున్నట్లు తెలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం వారు బస్టాండ్‌కు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము గురువారం రాత్రంతా కరీంనగర్ బస్టాండ్‌లో ఉన్నట్లు విద్యార్థినిలు చెప్పారు. అనంతరం ముగ్గురికీ కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు.. తల్లిదండ్రుల వద్ద వారిని చేర్చారు. దీంతో కథ సుఖాంతం అయ్యింది.

### కేటీఆర్‌పైన పెట్టిన కేసు

# దేశంలోనే చెత్త కేసు

- **ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి4 (నినాదం న్యూస్) :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని ఆరోపించారు. ఆ కేసులో ఒక్క పైసా అవినీతి కూడా జరగలేదన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ నోటీసు ఇచ్చింది.. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. బేషరతుగా వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షన్నర కోట్లు అప్పులు చేసి కొంత మంత్రులు దోచుకుని, ఢిల్లీకి కప్పం కట్టారని కేఏ పాల్ ఆరోపించారు. త్వరలో రైతులకు ప్రభుత్వం చేసింది నష్టాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఇతర పార్టీల వారు ఏమైనా నగదు, గిఫ్ట్ లు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం తమ పార్టీకే వేయండని కేఏ పాల్ కోరారు.



ప్రజాశాంతి పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఊడిపోయే ముక్కు లాంటి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టమని.. ఆయనను ఐదు సార్లు కలిశానని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అప్పు చేశాడు.. ఇంకో లక్ష కోట్లు అప్పు చేస్తాడని అన్నారు. తాను అధికారంలోకి వస్తే లక్ష కోట్లు తీసుకుని వస్తానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వ్యవస్థను పాడు చేయడానికి చంద్రబాబు తీసుకుని వచ్చాడు.. వర్గీకరణ కోసం మాలలు, మాదిగలు కొట్టుకుంటున్నారని కేఏ పాల్ తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలనే

# ఇందిరా మహిళా శక్తి అమలు

- ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జనవరి 04( నినాదం న్యూస్):** మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన స్త్రీ టీ స్టాల్ ను మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను అభినందించారు. మహిళలు స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వ్యాపారవేత్తలుగా ఎదిగి, ఆర్థికంగా బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ప్రణవి పిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**వైరా, జనవరి 04 (నినాదం న్యూస్):** వైరా మండలం రెబ్బవరంలో నూతనంగా ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ బాంక్‌ను ప్రారంభోత్సవానికి చీఫ్ గెస్ట్ గా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఉబ్బనపల్లి నాగరాజు వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందాలని వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం రాంపూడి రోశయ్య పాలేటీ నరసింహారావు వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పొదిల హరినాథ్ సురంపల్లి రామరావు మట్టూరి వేంకటేశ్వర రావు బోళ్ళ గంగారావు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ పల్లపు కొండలు పసుపులేటి మోహన్ రావు షేక్ సైదా ఏవీఎస్ నాగేశ్వరరావు కోసూరి శ్రీను రాయల పుల్లయ్య తెళ్ళూరి వీరయ్య మున్న యాదవ్ నల్లమోతు అజయ్ వెరుగు వెంకటి సాదం రామరావు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**వైరా, జనవరి 4 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసోత్సవాలు సందర్భంగా వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మరియు అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర శనివారం వైరాలోని మధు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వాహనాలు ఏ విధంగా నడపాలి ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు ఏ విధంగా ఉండాలి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అతివేగం ప్రమాదకరం అనే అంశాలపై వరప్రసాద్ వారికి వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తగా నడపడం వలన ప్రమాదాలను బారిన పడకుండా ఉండవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మధు పాఠశాల కరెస్పాండెంట్ మల్లంపాటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు
- దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కేఏ పాల్



**ఖమ్మం జనవరి 4 నినాదం న్యూస్):** దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు .బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యాదాడికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు. తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.

**100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా..**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా, వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

## జాతీయ క్రీడాకారుడు రోహిత్‌కు అభినందన

**ఖమ్మం, జనవరి04(నినాదం న్యూస్):** పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచినందుకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందినించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికో ల్లాసము , ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్పూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు బద్దల శేఖర్ రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటయ్య, రాయల నాగ శంకర్, అంబడిపూడి




వెంకటేశ్వర్లు, సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, మల్లికార్జున్ తిరపయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టచర్యలు

- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్‌లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలి
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్






**మెదక్ ప్రతినిధి, జనవరి 04( నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.

మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ వీడియో సమావేశం అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా కలెక్టర్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయడానికి పటిష్ట ప్రణాళికల ద్వారా చర్య తీసుకుంటున్నామని. జిల్లాలో 33 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని ప్రమాదాల నివారణకు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు.

కళాశాలలో యువతకు రోడ్డు ప్రమాదాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం డ్రింక్ అండ్ డ్రైవ్, అవగాహన లేమి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం ప్రమాదాలు జరుగుతాయని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్టీసీ డిఎం సురేఖ,రెవిన్యూ పోలీస్, రవాణా,అధికారులతో పాటు మెదక్, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరు పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ



**మణుగూరు, జనవరి 4( నినాదం న్యూస్) :** మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 92 సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాకడను పురస్కరించుకొని పోలీస్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లను స్థానిక డిఎస్పి వంగ రవీంద్రారెడ్డి సీఐ సతీష్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే నా దృష్టికి తీసుకొని రండి, లేదంటే అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఎస్పీ సిబ్బందిని అభ్యర్థించారు. ఆ తర్వాత ఎస్పీ పోలీసుల రూర్కాల్ వందనాన్ని స్వీకరించారు. ఎస్పీ రోహిత్ రాజుకు డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి జ్ఞాపకంగా పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన 92 సీసీ కెమెరాలు ఎస్పీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సీసీ కెమెరాలు పరిధి మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి రైల్వే గేట్ వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈరోజు నుంచి సీసీ కెమెరాలు పనితీరు బేశుగ్గా పనిచేస్తుందని తద్వారా నేరాలను కూడా అదుపు చేసే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే వారి పట్ల మర్యాదగా మంచితనంతో వ్యవహరించాలని ఆయన పోలీస్ సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా క్రిమినల్ నేరాలకు పాల్పడే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హెచ్చరించారు. గంజాయి డ్రగ్స్ కోడిపందాలు పేకాట లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్ రాజు స్పష్టంచేశారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసుల్ని త్వర త్వరగా కోర్టుకి రిమాండ్ చేయాలని ఆయన పోలీసులను ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జూజం కోడిపందాలు ఆడేవారిపట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని ఎస్పీ తెలియజేశారు. అందుకు అనుగుణంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసు లేనని నేరాలను అదుపు చేయడం లాండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయడం ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి సీఐ సతీష్ కుమార్ ఎస్సైలు మే డే ప్రసాద్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనార్టీ పెద్దలు



**మణుగూరు, జనవరి 4( నినాదం న్యూస్) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మణుగూరులో ముస్లిం మైనార్టీ పెద్దలు శనివారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు. ముందుగా ముస్లిం మైనార్టీ పెద్దలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే ఒకరినొకరు కరచాలని చేసుకొని శు భాకాంక్షలుతెలుపుకున్నారు. నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే నూతన ఉరవడిలో నడుస్తూ ప్రజా సంక్షేమ కొరకు పాటుపడాలంటూ ముస్లిం పెద్దలు ఆయన దీవించారు. నిత్యం ప్రజా సంక్షేమం కొరకు పాటుపడే ఎమ్మెల్యేలకు అల్లా ఆశీస్సులు ఎప్పుడూ సమృద్ధిగా ఉంటాయని ముస్లిం పెద్దలు దీవించారు. అనంతరం ముస్లిం పెద్దలు మణుగూరు పట్టణంలో ఉన్న కబరిస్తాన్ షాది ఖాన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. షాది ఖానా లేకపోవడంతో వివాహ సమయంలో ముస్లింలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. మణుగూరు పట్టణంలో మొట్టమొదటిసారిగా నిర్మించిన మసీదు ప్రాంగణమును అభివృద్ధి పరచాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎంతోమంది ముస్లింలు షాది ఖానాలు కబరిస్తాన్ లేకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యేకి తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ముస్లిం మైనార్టీ పెద్దల కోరికను మన్నించి కబరిస్తాన్ షాదికాను అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం ద్వారా నిధులు గ్రాండ్ చేస్తామని అని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. దీంతో ముస్లిం మైనార్టీ పెద్దలు ఆనంద వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

**అబ్దుల్ కలాం అవార్డు గ్రహీతను సన్మానించిన ముస్లిం మైనార్టీ పెద్దలు**



ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి గౌస్ పాషాను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ పెద్దలు ఘనంగా సన్మానించారు. మణుగూరు ప్రాంతంలో ఉంటున్న ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన గౌస్ బాషా కు ఇటువంటి అరుదైన గౌరవం అవార్డు లభించడం చాలా హర్షినియమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు కోసం అనేక కష్టాలను అనుభవించి సాధించిన ఏపీజే డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డును అందుకోవడం వాళ్ల కుటుంబ సభ్యులు కూడా ఆనంద వ్యక్తం చేశారు. ఎండి గౌస్ పాషా నిరుపేద కుటుంబంలో పుట్టి పల్లె ప్రాంతంలో పెరిగి ఇటువంటి అరుదైన అవార్డును సంపాదించుకోవడం చాలా ఆనందంగా ఉందంటూ ముస్లిం పెద్దలు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు ఎండి రహీం పాషా ఎండి గౌస్ పాషా ఎండి ఇస్మాయిల్ ఎండి ఉమర్ రఫీ ఎండి నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**ఖమ్మం, జనవరి04(నినాదం న్యూస్):** ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికల శంఖారావం మోగింది.ఖమ్మం పట్టణ సంఘ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ పోటీచేసేందుకై నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఖానాపురం లోని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నగర ప్రధాన కూడళ్ల మీదుగా 200 మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం సరిత క్లిని క్ సెంటర్ లోని నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న యలమందల జగదీష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని,తమ హక్కుల సాధనలో పోరాడేందుకు ముందు వరుసలో ఉంటానని సంఘాన్ని బలోపేతం చేస్తూ,ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల రాము, సురభి సైదులు, విజయ్, తుపాకుల కృష్ణ, రాసమల్ల నరసింహారావు,యలమందల కోటయ్య,గుళ్లపల్లి నరేష్,అద్దంకి పాపారావు యలమందల శ్రీనివాస్, శ్రీకాదా శ్రీనివాస్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య
# పత్రికలు వారధిగా పనిచేయాలి



**నర్సంపేట, జనవరి 4(నినాదం న్యూస్):** సమస్యల పరిష్కారం కోసం పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిల పనిచేయాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొంతి చేతుల మీదుగా వార్త -2025 క్యాలెండరు శనివారం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ పత్రికలు సమాజంలోని సామాజిక రుగ్మతలను పారదోలాడానికి వార్తలను ప్రచురించాలన్నారు.ఎన్నో ఏళ్ళుగా పత్రికా రంగంలో ఉన్న వార్త దిన పత్రిక స్వల్ప వ్యవదిలోనే ప్రజల. మన్ననలను పొందిందని పేర్కొన్నారు. విభిన్నమైన శీర్షికలతో వార్త లను ప్రచురిస్తూ పారదర్శకంగా పనిచేస్తున్నదని వివరించారు.వార్తల సేకరణలో జర్నలిస్ట్ లు చేస్తున్న కృషి వల్లే పత్రికకు ప్రత్యేక గుర్తింపు పొందడంప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా పనిచేయాలి

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జిల్లా గ్రామీణాభివృద్ధి ఈజీ ఎంఎం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. శనివారం కలెక్టర్ లోని తన ఛాంబర్లో జాబ్ మేళా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పిఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయిలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీలలో ఉద్యోగం పొందే విధంగా మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ ఎం. సంపత్ రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**మంగపేట, జనవరి 04 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు బెజగం సునీల్ కుమార్ భోజనం ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశాడు. శనివారం రాజుపేట జడ్పీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ విద్యార్థులకు ప్లేట్లను అందించారు . ఈ సందర్భంగా బెజగం సునీల్ కుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న తాను తన తల్లిదండ్రులు బెజగం రాజమౌళి వేదమణిల జ్ఞాపకార్థం విద్యార్థులకు 249 ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం రాజుపేట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు బెజగం సునీల్ కుమార్ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట జడ్పీ పాఠశాల టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలి
### - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్



మంగపేట, జనవరి 04 ( నినాదం న్యూస్ ) : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంలో ముందుండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలని మంగపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ యువతకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మురుకుట్ల నరేందర్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) ఆదేశం మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రతి ఒక్కరికి అండగా నిలవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వలన కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో మరింత ఆదరణ పెరిగిందని, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో రాష్ట్రం తో పాటు జిల్లాలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువత ముందు ఉండి మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని నరేందర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనుల వలన పార్టీని, మంత్రి సీతక్కను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను గడప గడపకి చేర్చడంలో యువతగా మనమంతా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్, పార్లమెంట్ లెవల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మణివర్మ, ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందం, బాడిశ ఆదినారాయణ, సీనియర్ యూత్ నాయకులు కె.ముకుందం, నాగార్జున, శేఖర్, ఎడ్ల నరేష్, మూగల చంటి,ఎల్పి.కిరణ్, గద్దల సాయి, మద్దెల ప్రవీన్, సాంబ మధు, సతీష్, మల్యాల నరేష్, మురళి, నాగేంద్రబాబు, అక్షయ్, వెంకటేష్, రాజు, అరవింద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష తులసీ అర్చన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** ధనుర్మాసం సందర్భంగా కాళేశ్వర క్షేత్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో స్వామి వారికి లక్ష తులసీ అర్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శనివారం శ్రీ రామాలయం అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు ధనుర్మాసం సందర్భంగా స్వామి వారికి లక్ష తులసీ అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష తులసి అర్చనలో పాల్గొన్న దంపతులకు స్వామివారి శేష వస్త్రములు తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ. మారుతి, సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, భక్తులు, దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యా,వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- విద్యార్థుల వసతి గృహాల్లో సౌకర్యాల మెరుగుకు కృషి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రభుత్వ హాస్టల్లో సందర్శన



**భూపాలపల్లి, జనవరి 04 (నినాదం న్యూస్):** విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాల, గణపురం మండలంలోని బిసి, మోడల్, కెజిబివి పాఠశాలలు, చిట్యాల మండలంలోని మోడల్ పాఠశాలలలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జంగేడు కెజిబివి పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల తాను సాయంపేట బాలుర వసతి గృహంలో బస చేసినపుడు హాస్టల్ విద్యార్థులు చలి నీళ్లతో స్నానాలు చేయలేక పోతున్నామని వేడి నీళ్లు ఐపోయించాలని కోరారని తెలిపారు. ఇట్టి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అన్ని సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలని నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మీ సమస్యలు అన్ని తీరుస్తాం మీరు బాగా చదవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, ఎవైనా సమస్యలు ఉంటే తనకు తెలియచేయాలన్నారు. విద్యుత్, కిచెన్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, మైదానం చదును వంటి అన్ని పనులను చేపడతామని స్పష్టం చేశారు. జంగేడు పాఠశాల చుట్టు ప్రక్కల బెల్ట్ షాపులు న్నాయని, వాటి వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా తక్షణమే మార్చుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కట కటాలకు పంపిస్తామని, ఎంత మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు దృష్టి కి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధానిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో ని విద్యార్థులకు వేడి నీటికొరకు గీజర్స్, సురక్షిత మంచినీటి కొరకు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల కు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు. కామన్ మెనూ అమలు చేస్తున్నామని, జంగేడు కెజిబివి పాఠశాలల్లో అల్పాహారం చేశామని చాలా బావుందని, ఇలానే నాణ్యత పాటించాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తామని ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి రాజేందర్ బీసీ సంక్షేమ అధికారి శైలజ కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి

- బి ఆర్ టీయు రాష్ట్ర అధ్యక్షుడు జి రాంబాబు యాదవ్



**నర్సంపేట, జనవరి 4(నినాదం ):** ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీలను అమలు చేయాలని బి ఆర్ టీయు రాష్ట్ర అధ్యక్షుడు జి రాంబాబు యాదవ్ అన్నారు. శనివారం వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడారు.అంగన్వాడీలకు, ఆశలకు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని, కాంట్రాక్టు వ్యవస్థ ను రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు భృతి ఇస్తామని మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం చెల్లిస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి సంవత్సర కాలం గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు పోరుబాట పట్టారని ఇప్పటికే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు 28 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారని, వచ్చే బడ్జెట్ సమావేశాలలో హామీల అమలు అయ్యే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, కార్మికులను ఏకం చేసి రంగాల వారీగా పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. తమ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేయడానికి హైదరాబాదుకు వెళ్లి శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వెళితే లాటి చార్జి, అక్రమ అరెస్టుల కు పాల్పడుతున్నారని తెలిపారు.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ ,సీనియర్ నాయకులు గుండెబోయిన కొమురయ్య, ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల,,అంగన్వాడీ రాష్ట్ర నాయకులు రామ తార, విమల శిరీష ,రాధ ,యూనియన్ రాష్ట్ర నాయకులు నాయిని వేణు, పెరమండ్ల రవి,డివిజన్ నాయకులు తరిగొప్పుల రణధీష్ తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చేపల విక్రయాలు



**భూపాలపల్లి, జనవరి 04 (నినాదం న్యూస్):** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వార సంచార చేపల విక్రయాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంచార వాహనాన్ని మహిళాశక్తి సంఘాలకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపటిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయానికి 10 లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా చేపల వ్యాపారం, తినడానికి తయారుగా ఉన్నచేపల ఉత్పత్తులు, విలువ పెంచే ఉత్పత్తుల తయారీ, చేపల ఆహార వ్యాపారం చేకుకోవడానికి లబ్దిదారులకు సంచార మత్స్య విక్రయ వాహనాలు లబ్దిదారునికి అందజేయటం జరిగిందని తెలిపారు. అలాగే ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా జయశంకర్ భుపాలపల్లి జిల్లాలోని మల్హర్ మండలంలో తాడిచెర్ల గ్రామానికి చెందిన చిగిరి మీనకు మూడు రోజుల పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ శిక్షణ ఇచ్చి 60% సబ్సిడీతో సంచార మత్స్య విక్రయ వాహనం ఇవ్వడం జరిగిందని తెలిపారు.మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి అవినాష్, డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు, అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని పిల్లలకు పరికరాలు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో సహాయపడుతున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అంగన్వాడీకి చేరాలనే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ ప్రాజెక్టు లకు 394 ర్యాక్స్, 334 రౌండ్ టేబుల్స్, 334 రెక్టాంగిల్ టేబుల్స్, 408 మ్యాపులు పంపిణీ చేశామని అన్నారు.

**ఘనంగా లూయిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు....**
అదే విధంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. లూయిస్ బ్రెయిలీ కంటిచూపు లేని వారికోసం ఎంతో శ్రమపడి బ్రెయిలి లిపిని కనిపెట్టారని అన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



**కోదాడ/అనంతగిరి, జనవరి 4 (నినాదం న్యూస్):** పొలం పని నిమిత్తం వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి మేజర్ కాలువలోకి దూసుకెల్లడంతో రైతు మృతి చెందిన సంఘటన అనంతగిరి మండల కేంద్ర గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. అనంతగిరి మండల కేంద్రానికి చెందిన బండి వెంకట్ నారాయణ (35)అనే రైతు అమీనాబాద్ గ్రామ శివారులో గల పంట పొలం వద్ద తన భార్య కావ్య,కూతురు అనూషాలను దించి తిరిగి వస్తున్న క్రమంలో గ్రామ శివారులో ప్రవహిస్తున్న మేజర్ కాలువవై (తిరుపతమ్మ కాలువ పక్కనే గల కట్ట వద్ద) అదుపుతప్పి ట్రాక్టర్ కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో బండి వెంకటనారాయణకు శరీరానికి లోపల బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య కావ్య పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

# అయ్యో దేవుడా... హుండీలో నగదు చోరీ



**కోదాడ/అనంతగిరి, జనవరి 4 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని గుట్టపై గల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో హుండీ చోరీకి గురి అయింది. హుండీ లో వేల రూపాయల నగదు దొంగలించబడ్డట్లుగా ఆలయ నిర్వహకులు తెలిపారు. గత కొంతకాలంగా దేవాలయం నిత్యం పూజలతో విరజల్లుతుంది. అయ్యప్ప మాల ధరించిన స్వాములకు సైతం 52 రోజులు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు పూజలు అందుకుంటున్న హరిహర పుత్ర దేవాలయంలో భక్తులు తమ కోరికలు నెరవేరుతున్నందున అయ్యప్ప స్వామికి కానుకలు సమర్పిస్తున్నారు. ఇదే అదనగా భావించిన గుర్తు తెలియని దొంగలు హుండీలోని నగదును దొంగలించినట్లుగా తెలుస్తుంది. ఆలయ నిర్వహకుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నవీన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## వార్డెన్ పోస్టులకు
# దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లాలోని తెలంగాణా మైనారిటీస్ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ వార్డెన్ పోస్టు భర్తికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సీహెచ్ రవీందర్‌రెడ్డి తెలిపారు. డిగ్రీ, బీఈడీ అర్హత కలిగిన జిల్లాలోని మహిళా అభ్యర్దుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్దులు ఈ నెల 10 వరకు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో తమ బయోడేటాతో పాటు విద్య, అర్హత నకలు కాపీలు సమర్పించాలని ఆయన కోరారు. అలాగే ఇతర వివరాలకు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం,రూం.నం.6, సంక్షేమ భవనం, ములుగులో సంప్రదించాలని తెలిపారు.

## హేమాచల శ్రీలక్ష్మీనృసింహ స్వామి హుండీల లెక్కింపు



**మంగపేట, జనవరి 04 ( నినాదం న్యూస్ ) :** రెండవ యాదగిరిగుట్ట గా ప్రసిద్ది గాంచిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని శనివారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం ప్రాంగణంలో లెక్కించారు. 2024 ఆగస్ట 30వ తేదీ నుండి 2025 జనవరి 3వ తేది వరకు భక్తులు స్వామి వారికి కానుకలుగా ఆలయ ప్రాంగణంలోని 8 హుండీలలో వేసిన ఆదాయాన్ని హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారిణి ( దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకులు ) ఎన్.కవిత పర్యవేక్షణలో లెక్కించగా ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఆదాయం వచ్చినట్లు, హుండీలలో విదేశీ కరెన్సీకి సంబందించిన ఐదు నోట్లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజ శేఖరశర్మ, కారంపూడి పవన్ కుమారాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ, సిబ్బంది శివరాజు శేషు, గోనె లక్ష్మీనారాయణ, జి.గణేష్, ఎస్.నవీన్, ఇ.నాగార్జున్,జి.మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి




కోదాడ, జనవరి 4 (నినాదం న్యూస్): విద్యార్థులు సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని పలువురు పోలీసు అధికారులు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని నారాయణ పాఠశాలలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు సోషల్ మీడియా, సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి వాటిపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, తమ ఫోటోలను ఎట్టి పరిస్థితుల్లో పెట్టకూడదని అదేవిధంగా ఓటిపిలు అనవసరమైన లింకులను ఓపెన్ చేయకూడదని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. యువత గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ హరిత, ఏవో వీరారెడ్డి, సాయి జ్యోతి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యాలయం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానందుకు రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి

**కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాకు చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మేడ్చల్ జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వయసు రీత్యా ప్రభుత్వ నియమ నిబంధనలకు మాత్రమే మీరు రిటైర్డ్ ఆఫీసర్స్ అని, మీ సేవలు సమాజానికి ఎల్లప్పుడూ అవసరమని, మీ అనుభవం సమాజశ్రేయస్సుకు ఉపయోగపడాలని సూచించారు. రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి స్థల కేటాయింపులో నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ



కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు భృంగి గోవర్ధన్, ఉపాధ్యక్షులు బి. శ్రీధర్ రావు, జాయింట్ సెక్రెటరీలు పి. సాంబశివరావు, సిహెచ్. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మాల కొండయ్య, వాజీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం డివిజన్ బిజెపి కమిటీలు పూర్తిచేసి అందివ్వాలి

● కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇప్పటికే కుత్బుల్లాపూర్ జంట సర్కిల్లోని అన్ని డివిజన్లలో భారతీయ జనతా పార్టీ కమిటీలు పూర్తి అయిపోయాయి. గాజులరామారం డివిజన్కు సంబంధించి జనవరి 5 ఆదివారం మధ్యాహ్నం 1గంట వరకు కమిటీలు పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. డివిజన్ అధ్యక్షులుగా పోటీలో ఉండే వారి పేర్లను స్వీకరించడం జరిగింది. పోటీలో ఉండే నాయకులు త్వరగా కమిటీలు పూర్తి చేసి అప్పగించాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ఓపిసి మోర్చా జిల్లా నాయకులు సింగారం మల్లేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగికి సత్కారం



**అల్వాల్, జనవరి5 (నినాదం న్యూస్):** అతి పురాతన ఆలయంశ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం దేవుని అల్వాలలో బాలాజీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉద్యోగం నిర్వహిస్తున్న తలారి శ్యామల పదవి విరమణ పొందారు. ఎన్నో సంవత్సరములుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ లో భాగంగా పదవి విరమణ చెందారు. ఆమెను చేసిన సేవలను గుర్తిస్తూ ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారం పర్య చైర్మన్ ,రాజా గోపాల్ సెచర్, ఆలయ కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం ,ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి ,సురేందర్ రెడ్డి, స్వామి ,ఆలయ అర్చకులు రఘువంతులు, వంశీ పంతులు సామాజిక ,ఆలయ మాజీ ధర్మకర్తలు వెంకటరామిరెడ్డి పద్మ సురేందర్ రెడ్డి ,శివరామకృష్ణ రామ చంద్రరావు, రాజు, నాగరాజు స్వామి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జనవరి 4 (నినాదం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్ లోని పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి కొరకు ఒక కోటి 80 లక్షల రూపాయలు నిధులతో శ్రీకారం చుట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇట్టి పనులు నెలరోజులు లోపట పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, మరియు స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంతంగి మాధవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.


## ఆలయ అతిథిగృహం వంటశాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 5 (నినాదం న్యూస్):** ఓల్డ్ ఆల్వాల్ లోని అతి పురాతనమైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంనకు అనుబంధంగా ఉన్న వంటశాల అతిథిగృహమును ప్రారంభించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. కమిటీ సభ్యులు శనివారం ఉదయము కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి, వంటశాల అతిథి గృహము మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ప్రారంభించారు. ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు పరంధామ చంద్ర ప్రకాష్ రావు, తిరుపతిరావు, రంగారావు చలపతిరావు ,రఘుపతిరావు, నాగేశ్వరరావు, భారతి అర్చకులు పాల్గొన్నారు. స్థానిక రాజకీయ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి భారత ప్రధాని నరేంద్ర మోడీ

● బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణావత్ శంకర్ నాయక్



**మహేశ్వరం, జనవరి 4 (నినాదం న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, పీఎం కిసాన్ సన్మానిధిని 6000 నుంచి 10000 వరకు, నూతన సంవత్సర కానుకగా ప్రకటించడం హర్షనీయమని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కేంద్రంలో **నినాదం న్యూస్**తో మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పేదల ప్రజల పక్షపాతి అని రైతుల పక్షపాతి అని అన్నారు. దేశంలోని పేద ప్రజల కోసం రైతుల కోసం ఆలోచించేది భారతీయ జనతా పార్టీని అన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందించే 6000 రూపాయలను 10000 రూపాయలుగా గా పెంచుతూ హర్షనీయమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ, రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని, ఎలక్షన్ లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ ఏం మాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతులకు ఇస్తానన్న 15000 రైతుబంధు ఇవ్వాలని, లేదంటే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని మండిపడ్డారు.

## ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

● 40 కిలోల బెల్లం, 10 కిలోల పటిక, 22 లీటర్ల సారా స్వాధీనం

● వివరాలు వెల్లడించిన సీఐ బద్యానాద్ చౌహాన్

**మహేశ్వరం, జనవరి 4 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ ఎక్సైజ్ పరిధిలోని ఆయా మండలాల్లో విస్తత దాడులు నిర్వహించినట్లు ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలంలోని పల్లె చెల్క తాండాలో 2, కొర్వకుంట తాండాలో 2, వాసుదేవ్ పూర్ 1 కేసు నమోదు చేసి 40 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 22 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పల్లె చెలక తండా పరిధిలోని అటవీ ప్రాంతంలో 550 లీటర్ల నానబెట్టిన బెల్లం ఊట పానకం ధ్వంసం చేసి 3 కేసులు నమోదు చేసినట్టు ఆయన చెప్పుకొచ్చారు. పై కేసులకు సంబంధించి అయిదుగురిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గుడుంబా,



గంజాయి, మత్తు పదార్ధాల రహిత రాష్ట్రంగా మార్చుటలో భాగంగా ఆమనగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది విస్తృత దాడులు నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. 24 గంటలు తమ సిబ్బంది గట్టి నిఘాతో విధులు నిర్వహిస్తున్నారని, ఎలాంటి వారైనా గంజాయి, గుడుంబా, మత్తు పదార్థాలతో పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, స్వప్న, సిబ్బంది శంకర్, నర్సింహా, సురేష్ బాబు, బాబు, దశరథ్, బాలస్వామి తదితరులు పాలొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి అభినందనల వెల్లువ

**అల్వాల్, డిసెంబర్5 (నినాదం న్యూస్)** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం తనవంతుగా చేసిన విశేష కృషికి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నార్త్ హైదరాబాద్ కు మెట్రో రైల్ కనెక్టివిటీ ఏర్పాటుకు ఆమోదించిన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ను అభినందిస్తూ,బాణసంచా కాల్చి, కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్న బి.ఆర్.ఎస్ కార్యకర్తలు.ఈ కార్యక్రమంలోఅల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రహ్మత్ ఖాన్, మహమ్మద్ గౌస్, ఆరిఫ్ శరణగిరి,



సందీప్ యాదగిరి గౌడ్, సతీష్ లోకేష్, సాజిద్, లింగా రెడ్డి, అరుణ్ తదితరులు ఉన్నారు.

## విస్లావత్ హర్యానాయక్ పాత్ర చిరస్మరణీయం

**మహేశ్వరం, జనవరి 4 (నినాదం న్యూస్)** మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నాయకుడు రాష్ట్ర గిరిజన నేత బీఆర్ఎస్ నాయకుడు విస్లావత్ హర్యానాయక్ పాత్ర చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. శనివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మైసిగండి ఆవరణలో ఆయన స్వగృహంలో దశ దిన కర్మ వేడుకలను పురస్కరించుకుని కూతురు అల్లుళ్లు, కుమారులు రాజు, రవి, నాని, భార్య శారద, సోదరి కమల, సోదరులు లక్ష్మణ్, డాక్టర్ జగన్ నాయక్ ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... విస్లావత్ హర్యానాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనవత్ భీక్యా



నాయక్, పాండునాయక్, నందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హిరాసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పాండు నాయక్, రెడ్డి నాయక్, హైకోర్టు అడ్వకేట్ నరేష్, మీర్ పేట్ మాజీ ఎంపీటీసీ జ్యోదీ, అమర్ సింగ్ నాయక్, జహార్ లాల్ నాయక్,పాండు నాయక్, లక్ష్మణ్ నాయక్, భీక్యి నాయక్, బోనా నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, మోత్య నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు హనుమా నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ బంధువులు స్నేహితులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షంషీర్ గంజ్ గోశాలలో ఘనంగా గోపూజ

**మహేశ్వరం, జనవరి 4 (నినాదం న్యూస్):** హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి గా వస్తున్న సమయంలో స్వర్ణోత్సవ వేడుకలు భాగంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం షంషీర్ గంజ్ గోషాలలో గోపూజ గోగ్రాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కలవ సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రస్తుత అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్ గుప్త, ప్రధాన కార్యదర్శి కటకం శివ కుమార్, కోశాధికారి లింగా ప్రకాష్, మాజీ అధ్యక్షులు దయాకర్ గుప్త, అదనపు కార్యదర్శి కొక్కల్ల సత్యం గుప్త, అదనపు కోశాధికారి చింతల్గట్ శ్రీరామ్, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త, శ్రీధర మల్లికార్జున గుప్త, నాగమల్ల సాంబయ్య గుప్త, గుబ్బ శ్రీనివాస్ గుప్త, సరాబు ఉదయ భాస్కర్, సరాబు వంశీకృష్ణ, శ్రవణ్, బచ్చు భాస్కర్ తదితరులు పాల్గొని



శివాలయంలో అర్చన అనంతరం గోగ్రాసము గోపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లా ఏర్పడిన 50 సంవత్సరాలకు ఘనంగా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు పెద్దలు నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ అధ్యక్షతన ముగిసిన 26వ సాధారణ సమావేశం

● మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్లో ఉన్న పనులపై చర్చ

**కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ సాబెర్ అలి, ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి నిజాంపేట్ నగర పాలక సంస్థ 26వ సాధారణ సర్వ సభ్య సమావేశం ప్రశాంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు మంజూరైన నిధులు ,చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులు,నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులు,చేపట్టవలసిన పనులు,టెండర్ దశలో ఉన్న పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అవసరం లేని/సైట్ వివాదం వంటి పనులు, వాటి నిధుల వివరాలపై చర్చించారు. కార్పొరేషన్ 33 డివిజన్లలో కావల్సిన మౌలిక సదుపాయాలు, అవసరమైన నిధులు,పెండింగ్ దశలో ఉన్న పనులు వాటి పూర్తికి



ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా డివిజన్ల పరిధి లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారం,వంటి పలు కీలక ప్రధాన అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలు ప్రతిపాద ఆమోదాలతో సుధీర్ఘ చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలి

● సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్



**కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్మికుల సమస్యలు ఎన్నిసార్లు విన్నవించిన అపరిష్కృతంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు . మున్సిపల్ కమిషనర్ ఎండి సాబీర్ అలీ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు ప్రతి నెల మొదటి తేదీన ఇస్తామని అనేకసార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదన్నారు. పనిచేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా వేతనాల్లో కోత విధించడం అమానుషమన్నారు . వేతనంలో కోతలు విధించే విధానాన్ని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు నాలుగు రోజులు అమలు చేయడం లేదని, కార్మికులతో నాలుగు ఆదివారాలు పనిచేయించు కుం టున్నారు అన్నారు. ఈ విషయమే మేనేజర్ తో ప్రస్తావించగా నెలకు మూడు రోజులు మాత్రమే సెలవుగా పరిగణించి 27 రోజులు పని చేసిన వారికి పూర్తి వేతనం వస్తుందని చెప్పటం దుర్మార్గమన్నారు. కనీస వేతనం 26వేలు నిర్ణయించే వరకు ఆంధ్రప్రదేశ్లోని మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా వేతనం 21వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని కోరారు. కార్మికుల పని ప్రాధాన్యత స్వభావాన్ని బట్టి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు 19,500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మికులకు రెయిన్ కోట్లు, చలి నుంచి కాపాడుకొనుటకు స్వెటర్లు, చెప్పులు, సబ్బులు, చీపుర్లు, కొబ్బరి నూనె ఇతర సామాగ్రి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జే. వెంకన్న ,పి.స్వామి, సత్యనారాయణ చెన్నయ్య మనీ వెంకటమ్మ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**అల్వాల్, జనవరి 5(నినాదం న్యూస్):** మల్కాజిగిరి మండల్ ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ మల్కాజిగిరి నియోజకవర్గం యం ఎల్ ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి కాంప్ ఆఫీసులో నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి మల్కాజిగిరి మండల్ ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మల్కాజిగిరి మండల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజు, ముదిరాజ్ గద్వాల్ వంశీ ముదిరాజ్, దండు ప్రసాద్ బాబు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, బిక్షపతి, భూమయ్య, రవి, రంజిత్, అరున్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు కృతాభినందనలు



**అల్వాల్, జనవరి 5 (నినాదం న్యూస్)** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో పట్టుదలతో కృషిచేసి మెట్రో సేవలను మల్కాజ్గిరి జిల్లా ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారని మచ్చ బొల్లారంలో జరిగిన కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పేర్కొన్నారు మైనంపల్లి హనుమంతరావు ప్రజానాయకుడిని ప్రజల గుండెల్లో ఉండి మెట్రో సాధన సమితి అనుగుణంగా రేవంత్ రెడ్డి అండదండలతో జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్పేట్ వరకు మెట్రో ఏర్పాటుకు సహకరచారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, చంద్రశేఖర్ ,కృష్ణ గౌడ్, రాజసింహారెడ్డి నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, సూర్యకిరణ్, దేవేందర్, దిడ్ల స్వామి, శ్రీశైలం యాదవ్, అశోక్, శేఖర్, శకుంతల నాయుడు, భాగ్యలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి ల అందజేత



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం న్యూస్):** నిరుపేదలపాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామరక్షగా నిలుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురా బాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు 10లక్షల విలువ చేసే ఎల్ఓసీలను,సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ప్రమాద సమయాల్లో బాసటగా నిలుస్తూ ఆర్థిక స్థోమత సరిగా లేని కుటుంబాలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, శానిటరీ ప్యాడ్స్ కలెక్టర్‌కు అందజేత

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ని శనివారం రోజున,డా. ప్రసన్న హరికృష్ణ తన జన్మదినం సందర్భంగా సతీసమేతంగా కలిసి కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల పరిధిలో ఉన్న 180 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,మోడల్ స్కూల్స్,కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న 4655 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు ఏడు లక్షల ఐదు వేల విలువ చేసే ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్,జామెట్రీ బాక్స్,స్టేషనరీ బాలికలకు శానిటరీ ప్యాడ్స్ ను అందించాలనే ఉద్దేశ్యంతో కలెక్టర్ కు అందజేశారు.వీటిని సోమవారం నుండి అన్ని స్కూళ్లకు కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలకు అందజేయ నున్నట్లుగా డా.ప్రసన్న హరిక్రిష్ణ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని 15 మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకులంలోని విద్యార్థినులకు ఒక్కో గురుకులానికి 200 ప్యాడ్లు శానిటరీ ప్యాడ్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విన్నర్స్ పబ్లికేషన్స్ తరపున గత 8 సంవత్సరాల నుండి ప్రతీ సంవత్సరం తన జన్మదినం అయిన జనవరి 5న వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యాన్ని వివరించారు. అలాగే కలెక్టర్ కు పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ఏంది..?

- బిసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ల కేటాయింపులోనూ తీవ్ర అన్యాయం
- బీఆర్ఎస్ లో కాంపిటీషన్ తట్టుకునేందుకే బీసీలపై కపట ప్రేమ
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్ ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకుతున్నదని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్ 42% పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడంతో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను 50% కంటే ఎక్కువగా పెంచి తీరుతామని స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర కులగనన సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ప్రస్తుతం నమ్మే స్థితిలో లేరని రాజేందర్ రావు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి లయన్ చింతల కిషన్ పటేల్, ఎంజేఫ్ జోన్ చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఎంజేఫ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి లో శనివారం రోజున కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కు చెందిన బండి ఓదెలు లకు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో నేటి రోజు వరకు 146 ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది ఈరోజు కంటి శాస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోల సంఘం



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో మంత్రుల యొక్క కార్యాలయ చాంబర్లలో తెలంగాణ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము, శాలువా కప్పి హృదయపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలన్నీ తీర్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న ఉద్యోగుల క్షేమమే మాకు ముఖ్యమన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావాలి
- కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి కట్టుగా కృషి చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శనివారం బెజ్జంకి మండలకేంద్రంలోని సత్యార్జున గార్డెన్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, గెలుపు లక్ష్యంగా అందరం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువ కావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గత పదేళ్ల లో కేసీఆర్ సాగించిన నిరంకుశ పాలన, ఏడాదిగా రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన గురించి, పాలనలో తేడాలు గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కలిగించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలన సాగించారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్రంలో ప్రజల అభీష్టానికి అనుగుణంగా ప్రజాపాలన సాగుతున్నదన్నారు. గత ప్రభుత్వం 200, 300 ఎకరాలు ఉన్న బడా రైతులకు కూడా రైతు బంధు ఇచ్చి ఈ పథకాన్ని దుర్వినియోగపర్చిందని ఎమ్మెల్యే విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ బలోపేతం తదితర అంశాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే దశాదిశ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నర్సయ్య, శ్రావణ్ కుమార్ , శ్రీకాంత్,సాదిక్, పులి శరత్ కుమార్, గుగ్గిళ్ల శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, మధుకర్ రెడ్డి, సందీప్,చెప్యాల శ్రీనివాస్, పర్శ సంతోష్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : ప్రణవ్

- ఘనంగా హనుమాన్ ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రణవ్
- కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం న్యూస్):** హుజురాబాద్ ప్రాంతంలోని దేవాలయల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,ఆంజనేయ స్వామి తనకు ఎంతో ఇష్టమైన దైవమని,నూతన సంవత్సరంలో తొలి వేడుకగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో గల హనుమాన్ దేవాలయంలో ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు ఘనస్వాగతం పలికిన అనంతరం కమిటీ చేత ఆలయ ఈవో సుధాకర్ చైర్మన్ గా కొలిపాక శంకర్,కమిటీ డైరెక్టర్లుగా పున్నం చందర్,ప్రతాప నాగరాజు,బుసారపు శంకర్,మాచర్ల నరేష్,ఎర్ర మధులత,గాలిబ్ రాజేందర్ చే ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని,వేములవాడ ఆలయంలాగానే ఇల్లందకుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే వాటికి కూడా కమిటీ నియామకం జరుగుతుందని అన్నారు.కొన్నేళ్లుగా పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డ హనుమాన్ దేవాలయ పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువుదీరిందని,ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ నారాయణగూడ లోని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట కాంగ్రెస్ నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ అభివృద్ధి కొరకు ఎమ్మెల్సీ నిధుల నుండి నిధులు కేటాయించాలని వారిని కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన బల్మూరి తప్పకుండా నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బల్మూరి వెంకట్ ని కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి. సలీం, జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర ఉన్నారు.

## అట్టహాసంగా హనుమాన్ దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం





- హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్
- ప్రణవ్, ఆలయ చైర్మన్ ను సన్మానించిన మహిళా కాంగ్రెస్ నేతలు

**జమ్మికుంట, జనవరి 4 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆలయ ఈవో సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం అట్టహాసంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్ ఆలయ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ నేత యేముల పుష్పలత నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అధ్యక్షుడిగా ఎన్నికైన కొలిపాక శంకర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రణవ్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారిని కూడా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పాలకవర్గం మరిన్ని అభివృద్ధి పనులు చేయాలని ఆ స్వామివారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లంక దాసరి లావణ్య ఆలేటి సుశీల సొల్లు సునీత పుల్ల రాధ మల్లేశ్వరి రేణుక తిరుమల రిబ్కా ఇతరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఒలంపియాడ్ శిక్షణను ప్రారంభించిన కలెక్టర్ పమేల సత్పతి



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలో పాల్గొనేందుకు ఆసక్తి ప్రదర్శించాలని పామెల సత్పతి, ఐఏఎస్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ కరీంనగర్, సిహెచ్ వి.ఎస్ జనార్ధన్ రావు , జిల్లా విద్యాశాఖ అధికారి, కరీంనగర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఇతర అతిథులతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ శిక్షణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు పోటి ప్రపంచంలో వివిధ పోటీ పరీక్షల పట్ల చక్కటి అవగాహన ఉండాలని వాటిని విశ్లేషించి వాటిలోని విషయాలను సమగ్రంగా ఆలోచించి పోటీ పరీక్షల్లో పాల్గొనాలని విజయం సాధించాలని చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అంశాలలో పట్టు సాధించి విజయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ ఫౌండేషన్ ను బయట పొందాలనుకున్న వారు డబ్బులు వెచ్చించాల్సిందేనని నేడు వారు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కోచింగ్ అందించడం చాలా గొప్ప విషయమని ఆదర్శనీయమని కొనియాడుతూ, వారి విద్యా సంస్థల్లో క్రమశిక్షణ నాణ్యత పరంగా చాలా మంచి పేరు ఉందని చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తూ, సమాజ హితానికై నిర్విరామంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ చక్కటి ప్రణాళికలతో విద్యార్థులందరూ విజయాన్ని సాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సమన్వయకర్తలు అశోక్ రెడ్డి, నాణ్యత సమన్వయకర్త, జైపాల్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మైనార్టీల ఆధ్వర్యంలో బహిరంగ సభ

### -జిల్లా మైనార్టీ చైర్మన్ మహమ్మద్ తజోద్దీన్



**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్):** హైదరాబద్ ఖులి ఖుతుబ్ షా మైదానం లో ఆదివారం సాయంత్రం సంవిధాన్ బచ్చావో, సంవిధాన్ జిందాబాద్, అనే నినాధం తొ 20 వేల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుల కార్యకర్తల తో పబ్లిక్ మీటింగ్ కు ముఖ్య అతిధిగా నేషనల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ గరి వస్తున్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత బాబ సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాని రూపు మాపే విధంగా చేస్తున్న ప్రయత్నని తిప్పి కోటే విధంగా ఈ పబ్లిక్ మీటింగ్ ఉదేశం. కావున రేవు జరగ బోఎ బహిరంగా సభకు ఉమ్మడి జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్, ఎస్టీ సెల్ ముఖ్యంగా మైనారిటీ సెల్ వాళ్ళు అందరు వచ్చి దగా ఖోరు బీజేపీ చేస్తున్న దమన కాండను తిప్పి కోటే విధంగా ఈ కార్యక్రమాని విజయవంతం చేయగలరని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ పక్షాన కోరారు.

## పరీక్షల ప్రణాళికలపై దిశానిర్దేశం చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** మేఘ ఒమేగా గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ హైదరాబాదులో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైజర్ పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది పిల్లలు వారి తల్లిదండ్రులు, పాఠశాలల ఉపాధ్యాయులు, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, డానియల్ రాజ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు నూతల నాగరాజు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, మేడ్చల్ ట్రస్మా మండల ప్రెసిడెంట్ రవీందర్రావు,పరశురాం గౌడ్, సెక్రెటరీ మేడ్చల్ జిల్లా పిఎల్ఎన్ రెడ్డి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## టీపిసిసి అధ్యక్షుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సూడా చైర్మన్



**'కరీంనగర్, జనవరి 4(నినాదం న్యూస్ ):** టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సుడా చైర్మన్, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ .రెడ్డి ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అపర భద్రాద్రి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనం



**ఇల్లంతకుంట, జనవరి 4 (నినాదం న్యూస్):** ధనుర్మాస ముక్కోటి ఉత్సవాలలో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రలోని అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి జనవరి10న ఉదయం 5:30 నుండి స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్ తెలిపారు..జనవరి13న శ్రీ గోదారంగనాయకుల ఆండాళ్ కళ్యాణమహోత్సవం జరుపబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# బాదం పప్పులను అధికంగా తింటున్నారా..

**అయితే జాగ్రత్త.. కిడ్నీ స్టోన్స్ వస్తాయట..!**

బాదంపప్పులను తినడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పప్పులను రోజూ నానబెట్టి తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. మనం బాదం పప్పులను తరచూ స్వీట్లలో తింటుంటాం. అనేక రకాల తీపి వంటకాలను లేదా మసాలా వంటకాలను తయారు చేయడంలోనూ బాదం పప్పును ఉపయోగిస్తుంటాం. బాదం పప్పులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బాదం పప్పులను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. క్యాన్సర్ ముప్పు నుంచి మనల్ని ఇవి రక్షిస్తాయి. అందువల్ల తరచూ బాదంపప్పులను ఆహారంలో భాగం చేసుకోవాలి.

**కిడ్నీ స్టోన్స్ వస్తాయి..**

అయితే



అయినప్పటికీ వీటిని ఎంత తినాలో అంతే తినాలి. మోతాదుకు మించి తింటే అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. ముఖ్యంగా బాదంపప్పును అధికంగా తినడం వల్ల కిడ్నీ స్టోన్లు ఏర్పడే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అందువల్ల బాదంపప్పును తినే విషయంలో జాగ్రత్తలను పాటించాలని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీ స్టోన్లు లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ పప్పును తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారు అంటున్నారు. బాదంపప్పులలో ఆగ్జలేట్స్ ఉంటాయి. ఇవి మన శరీరంలోని క్యాల్షియంతో కలిసి కిడ్నీ స్టోన్స్ వచ్చేలా చేస్తాయి. అందువల్ల బాదంపప్పును మోతాదులోనే తినాలి. అధికంగా తింటే కిడ్నీ స్టోన్లు ఏర్పడే అవకాశాలు ఉంటాయి. మన శరీరంలో అధికంగా చేరే ఆగ్జలేట్స్‌ను బయటకు పంపించలేవు. దీంతో కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడుతాయి.

**రోజుకు ఎన్ని తినాలి..?**

బాదంపప్పును మోతాదులో తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని సైంటిస్టులు సూచిస్తున్నారు. రోజుకు 7 నుంచి 8 బాదంపప్పులు సరిపోతాయని వారు అంటున్నారు. ఇంతకు మించి తినొద్దని వారు అంటున్నారు. ఇక కిడ్నీ సమస్యలు ఉన్నవారు వీటిని అసలు తినకూడదని, డాక్టర్ సలహా మేరకు తినాలని సూచిస్తున్నారు. ఇక కిడ్నీ స్టోన్స్ సమస్య ఉన్నవారు సోయా ఉత్పత్తులు, చాక్లెట్, ఓట్స్, రాజ్మా, బీట్ రూట్, పాలకూర, టమాటాలను అసలు తినకూడదని డాక్టర్లు చెబుతున్నారు. కిడ్నీ స్టోన్స్ సమస్య ఉన్నవారు రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీటిని తాగాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలో ఉప్పు తీసుకోవడాన్ని తగ్గించాలి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి.

**మోతాదులో తింటేనే..**

బాదంపప్పును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. కానీ పైన చెప్పినట్లుగా వీటిని మోతాదులోనే తినాలి. అప్పుడే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందేందుకు వీలు ఉంటుందని సైంటిస్టులు చెబుతున్నారు. బాదంపప్పులను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. అధిక బరువు తగ్గుతారు. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు దృఢంగా, బలంగా మారుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. మోతాదులో బాదంపప్పులను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.



బాదంపప్పులు ఆరోగ్యకరమే



అవని

# గొంతు సమస్యలతో పాటు దగ్గు, జలుబు తగ్గేందుకు..

**ఈ చిట్కాలను పాటించండి..!**

సీజన్లు మారినప్పుడల్లా సహజంగానే చాలా మందికి అనేక శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. వీటితోపాటు ముక్కు దిబ్బడ, సైనస్ వంటి సమస్యలు కూడా మనల్ని ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. అయితే ఈ సమస్యలు కొందరికి చాలా రోజుల వరకు అలాగే ఉంటాయి. చల్లని వాతావరణంలో ఇవి మరింత ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇక కొందరు ఎల్లప్పుడూ శ్వాసకోశ సమస్యలతో సతమతం అవుతూనే ఉంటారు. అలాంటి వారు కింద తెలిపిన చిట్కాలను పాటిస్తే చక్కని ఫలితం పొందవచ్చు. ఆయా సమస్యలు ఉన్నవారు ఇంగ్లిష్ మెడిసిన్లను దీర్ఘకాలం వాడడం మంచిది కాదు. కానీ పలు ఇంటి చిట్కాలను పాటిస్తే వీటి నుంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే ఆయా సమస్యలు మళ్లీ రాకుండా ఉంటాయి. ఇక శ్వాసకోశ సమస్యలను తగ్గించే ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఉప్పు నీళ్లు..**

ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తీసుకుని అందులో కాస్త ఉప్పు వేయాలి. అనంతరం ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిలించాలి. తరువాత వేడి వేడి మసాలా టీ తాగాలి. యాలకులు, లవంగాలు, అల్లం, మిరియాలు వేసి పెట్టిన మసాలా టీని సేవిస్తుంటే ఎలాంటి శ్వాసకోశ సమస్యల నుంచి అయినా సరే ఉపశమనం లభిస్తుంది. ఆయా మసాలాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఫలితంగా శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. కనుక తరచూ ఈ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారు ఈ రెండు చిట్కాలను పాటిస్తే వెంటనే ఉపశమనం పొందవచ్చు. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం మొత్తం కరిగిపోతుంది.

**అల్లం రసం, తేనె..**

ఒక టీస్పూన్ తాజా అల్లం రసం, కొంచెం తేనె కలిపి ఖాళీ కడుపుతో ఉదయం తీసుకోవాలి. ఇది చక్కని ఔషధంగా పనిచేస్తుంది. గొంతు నొప్పి లేదా దగ్గు, జలుబు వంటి సమస్యలు ఉన్నవారు ఈ చిట్కాను పాటిస్తే ఫలితం ఉంటుంది. అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. తేనె సహజసిద్ధమైన యాంటీ బయోటిక్‌గా పనిచేస్తుంది. కనుక ఈ రెండింటి మిశ్రమం మంచి ఔషధంగా పనిచేసి ఆయా సమస్యలను తగ్గిస్తుంది. అవసరం అనుకుంటే ఇదే మిశ్రమాన్ని సాయంత్రం కూడా ఒకసారి తీసుకోవచ్చు. అదేవిధంగా ఒకగ్లాస్ గోరు వెచ్చని నీటిలో చిటికెడు మిరియాల పొడి కలిపి కూడా తీసుకోవచ్చు. మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. కనుక గొంతు నొప్పి, వాపుతోపాటు దగ్గు, జలుబు సమస్యల నుంచి కూడా ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫాన్ని కరిగిస్తాయి.

**మిరియాల పొడి..**

కొద్దిగా మిరియాల పొడిని తేనెతో కలిపి రోజుకు మూడు పూటలా తీసుకుంటుంటే శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ రెండింటిలో ఉండే అద్భుతమైన ఔషధ గుణాలు ఎలాంటి శ్వాస సంబంధిత సమస్యలను అయినా సరే తగ్గిస్తాయి. ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకున్న అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. అదేవిధంగా రోజుకు రెండు సార్లు వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరానికి ఎంతో హాయి కలుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం మొత్తం కరిగిపోతుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల గొంతు సమస్యలను తగ్గించుకోవడంతోపాటు దగ్గు, జలుబు నుంచి కూడా ఉపశమనాన్ని పొందవచ్చు.



నినాదం
మార్కెట్
NINADAM
MARKET

# పోస్టాఫీసులో అదిరిపోయే స్కీమ్.. ఇందులో డిపాజిట్ చేస్తే నెలకు రూ.9,250



పోస్టాఫీసులు రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే స్కీమ్స్ ఎన్నో ఉన్నాయి. మంచి రాబడి వచ్చే పథకాల్లో మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే నెలనెల మంచి రాబడి అందుకోవచ్చు. మరి ఈ పథకానికి ఎవరు అర్హులు.. ఎలా సంపాదించవచ్చో చూద్దాం.. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ప్రతి నెలా ఆదాయాన్ని ఆర్జించే పథకం. ఈ ప్రభుత్వ-హామీ డిపాజిట్ పథకం సింగిల్, జాయింట్ ఖాతా సౌకర్యాలను అందిస్తుంది. ఒకే ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో గరిష్టంగా రూ.15 లక్షలు జమ చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ప్రతి నెలా ఆదాయాన్ని ఆర్జించే పథకం. ఈ ప్రభుత్వ-హామీ డిపాజిట్ పథకం సింగిల్, జాయింట్ ఖాతా సౌకర్యాలను అందిస్తుంది. ఒకే ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో గరిష్టంగా రూ.15 లక్షలు జమ చేయవచ్చు. ఈ డబ్బు గరిష్టంగా 5 సంవత్సరాల వరకు డిపాజిట్ ఉంటుంది. మీరు ఈ మొత్తంపై పొందిన వడ్డీ నుండి సంపాదిస్తారు. అలాగే మీరు డిపాజిట్ చేసిన మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జాయింట్ అకౌంట్ ద్వారా ఈ పథకం నుంచి రూ.9,250 వరకు పొందవచ్చు. ఈ పథకం పదవీ విరమణ చేసిన వారికి చాలా మంచిదని భావిస్తారు. భార్యాభర్తలు కలిసి పెట్టుబడి పెట్టినట్లయితే, వారు తమ నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చు.

ఈ డబ్బు గరిష్టంగా 5 సంవత్సరాల వరకు డిపాజిట్ ఉంటుంది. మీరు ఈ మొత్తంపై పొందిన వడ్డీ నుండి సంపాదిస్తారు. అలాగే మీరు డిపాజిట్ చేసిన మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జాయింట్ అకౌంట్ ద్వారా ఈ పథకం నుంచి రూ.9,250 వరకు పొందవచ్చు. ఈ పథకం పదవీ విరమణ చేసిన వారికి చాలా మంచిదని భావిస్తారు. భార్యాభర్తలు కలిసి పెట్టుబడి పెట్టినట్లయితే, వారు తమ నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చు. జాయింట్ ఖాతాలో ఎంత ఆదాయం: ప్రస్తుతం మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ వడ్డీని ఇస్తోంది. మీరు జాయింట్ ఖాతాలో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తే, మీరు 7.4 శాతం వడ్డీ రేటుతో ఒక సంవత్సరంలో 1,11,000 రూపాయల హామీతో కూడిన ఆదాయాన్ని పొందుతారు. అలాగే 5 సంవత్సరాలలో మీరు 1,11,000 5,55,000 రూపాయలు సంపాదిస్తారు. వడ్డీ నుండి. 1,11,000 వార్షిక వడ్డీ ఆదాయాన్ని 12 భాగాలుగా విభజించినట్లయితే, అది 9,250 అవుతుంది. అంటే మీరు ప్రతి నెలా 9,250 రూపాయలు సంపాదిస్తారు.

జాయింట్ ఖాతాలో ఎంత ఆదాయం: ప్రస్తుతం మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4శాతం వడ్డీని ఇస్తోంది. మీరు జాయింట్ ఖాతాలో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తే, మీరు 7.4 శాతం వడ్డీ రేటుతో ఒక సంవత్సరంలో 1,11,000 రూపాయల హామీతో కూడిన ఆదాయాన్ని పొందుతారు. అలాగే 5 సంవత్సరాలలో మీరు 1,11,000 5శాతం 5,55,000 రూపాయలు సంపాదిస్తారు. వడ్డీ నుండి. 1,11,000 వార్షిక వడ్డీ ఆదాయాన్ని 12 భాగాలుగా విభజించినట్లయితే, అది 9,250 అవుతుంది. అంటే మీరు ప్రతి నెలా 9,250 రూపాయలు సంపాదిస్తారు.

ఒకే ఖాతాలో ఎంత ఆదాయం పొందవచ్చు: మీరు పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఒకే ఖాతాను తెరిచి అందులో రూ.9 లక్షలు డిపాజిట్ చేస్తే, మీరు సంవత్సరానికి రూ. 66,600 వడ్డీని పొందవచ్చు. అలాగే ఐదేళ్లలో మీరు కేవలం వడ్డీతో రూ. 66,600 5శాతం రూ. 3,33,000 సంపాదించవచ్చు. ఈ విధంగా, మీరు వడ్డీ నుండి మాత్రమే నెలకు రూ. 66,600 12శాతం రూ.5,550 సంపాదించవచ్చు.

ఖాతా ఎవరు తెరవొచ్చు: దేశంలోని ఏ పౌరుడైనా పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకంలో ఖాతాను తెరవవచ్చు. పిల్లల పేరు మీద కూడా ఖాతా తెరవవచ్చు. పిల్లల వయస్సు 10 సంవత్సరాల కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. పిల్లవాడు 10 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, అతను ఖాతాను స్వయంగా నిర్వహించే హక్కును కూడా పొందవచ్చు. %వీ×ూ% ఖాతా కోసం, మీరు తప్పనిసరిగా పోస్టాఫీసులో పొదుపు ఖాతాను కలిగి ఉండాలి. ఐడీ ప్రూఫ్ కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డును అందించడం తప్పనిసరి.

# ఐఫోన్ 16పై బంపర్ ఆఫర్..

ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే తగ్గింపులు ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ ప్రియులకు యాపిల్ ఐఫోన్ అంటే ప్రత్యేక క్రేజ్ ఉంది. ముఖ్యంగా యువతతో పాటు మధ్య వయస్కులు ఈ ఫోన్ వాడకాన్ని ఇష్టపడుతూ ఉంటారు. అధునాతన సెక్యూరిటీ ఫీచర్లతో వచ్చే యాపిల్ ఐఫోన్‌ను తమ డేటా భద్రత కోసం సెలబ్రిటీలు కూడా వాడుతూ ఉంటారు. యాపిల్ కంపెనీ కూడా ప్రతి ఏడాది ఐఫోన్ కొత్త మోడల్‌ను లాంచ్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం యాపిల్ ఐఫోన్-16 సిరీస్ అప్‌డేటెడ్ వెర్షన్‌గా అందుబాటులో ఉంది. భారతదేశంలో ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్ ఫ్లిప్‌కార్ట్‌లో ఐఫోన్-16పై బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసిన యాపిల్ ఐఫోన్-16ను మొదటగా సెప్టెంబర్ 9, 2024న యాపిల్ తన 'గ్లో టైమ్' ఈవెంట్‌లో ప్రారంభించింది. ఇది యాపిల్ ఐఫోన్ సిరీస్‌లో తాజా ఫోన్. ప్రారంభించే సమయంలో ఐఫోన్-16కు సంబంధించిన బేస్ మోడల్ (128జీబీ) ధర రూ.79,900గా ఉంది. అయితే కానీ న్యూ ఇయర్ సందర్భంగా ఈ ఫోన్ ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్స్ డేస్‌లో రూ.5,000 తగ్గింపుతో రూ.74,900కి అందుబాటులో ఉంది. ఇది కాకుండా వినియోగదారులు బ్యాంక్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను




ఉపయోగించి రూ.40,400కి కొనుగోలు సొంతం చేసుకోవచ్చు. నూతన సంవత్సరం సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్స్ డేస్ సేల్‌ను ప్రారంభించింది. ఈ సేల్ ఇది జనవరి 1, 2025 నుంచి జనవరి 5 2025 వరకు కొనసాగుతుంది. ఐఫోన్ 16 సిరీస్ ప్రారంభంతో దాని విభిన్న వేరియంట్‌లు కూడా విడుదలయ్యాయి. ఇందులో ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ ఎక్స్ఛేంజ్ సేల్ ద్వారా కొనుగోలుదారులు ఐఫోన్ 16ని కేవలం రూ.40,400కే కొనుగోలు చేయవచ్చు. మీ దగ్గర పాత ఐఫోన్ 14 ఉంటే ఆ ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేసుకోవడం ద్వారా కస్టమర్లు ఐఫోన్ 16ని రూ.42,400కి కొనుగోలు చేయవచ్చు. దీనితో పాటు యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తే కస్టమర్ రూ. 2,000 అదనపు తగ్గింపును పొందుతారు.

**ఐఫోన్ 16 ప్రత్యేకతలు**

ఐఫోన్ 16 ఫోన్ 6.1 అంగుళాల డిస్ప్లేతో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సూపర్ రెటినా ఎక్స్‌డీఆర్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఇక ప్రాసెసర్ విషయానికి వస్తే ఐఫోన్ 16లో ఏ18 ప్రాసెసర్ ఇవ్వబడింది. ఈ చిప్‌సెట్ ఏ16 బయోనిక్ కంటే 30 శాతం వేగవంతమైనదని ఆపిల్ చెబుతున్నారు. ఐ ఫోన్ -16లో 48-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా ఉంది. అలాగే ఈ ఫోన్‌లో 12 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ సెన్సార్ కూడా ఉంది. కెమెరా సెన్సార్ మాక్రో ఫోటోగ్రఫీకి కూడా మద్దతు ఇస్తుంది. అలాగే ఈ ఫోన్‌లో 12 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెన్సార్ ఆకట్టుకుంటుంది.

## ఇక మీ చేతిపైనే గుండె డాక్టర్..

# ఈసీజీ ఫీచర్‌తో కొత్త స్మార్ట్‌వాచ్ విడుదల

వాచ్ అంటే గతంలో కేవలం సమయం చూసుకోవడానికి మాత్రమే ఉపయోగపడేది. దానితో పాటు చేతి మణికట్టుకు అందాన్ని ఇచ్చేది. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరిగిన తర్వాత వాచ్ దాదాపు కనుమరుగైంది. అయితే ఇటీవల స్మార్ట్ వాచ్ ల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. స్మార్ట్ ఫోన్ లోని టెక్నాలజీ పాటు ఆరోగ్యం, వ్యాయామానికి సంబంధించిన అనేక ఫీచర్లు వీటిలో ఉండడమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ హువానే నుంచి వాచ్ జీటీ ప్రో 5 పేరుతో కొత్త వాచ్ విడుదలైంది. దీని ప్రత్యేకతలు, ధర వివరాలు తెలుసుకుందాం. హువానే జీటీ 5 ప్రో వాచ్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరోగ్య పరిరక్షణ, ఫిట్ నెస్ ట్రాకింగ్ ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. దీనిలో ఈసీజీ ఫీచర్ అదనపు ప్రత్యేకత. మెరుగైన డిజైన్ తో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఐవోఎస్, ఆండ్రాయిడ్ పరికరాలను అనుకూలంగా ఉంటుంది. ఈ వాచ్ రూ.29,999 ధరకు అందుబాటులో ఉంది. దీనిలోని బ్లాక్ వేరియంట్ ను రూ.39,999కి కొనుగోలు చేయవచ్చు. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లో ఇవి అందుబాటులో ఉన్నాయి. హునావే కంపెనికి చెందిన ట్రూ సెన్స్ అనే సాంకేతికతతో వాచ్ జీబీ 5ను రూపొందించారు. ఒత్తిడి, గుండె స్పందన, రక్త ఆక్సిజన్ , నిద్ర తదితర వాటిని పర్యవేక్షించుకోవచ్చు. దీనిలోని బీట్ బై బీట్ ఈసీజీ ద్వారా గుండె స్పందనను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. ఇటీవల కాలంలో ఫిట్ నె స్ పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ కనబర్చుతున్నారు. అలాంటి వారి కోసం ఈ స్మార్ట్ వాచ్ లో ఫీచర్లు ఉన్నాయి. ప్రో గోల్ఫ్, ట్రయల్ జాగింగ్, డ్రైవింగ్ వంటి వాటితో పాటు వందకు పైగా వ్యాయామ మోడ్ లకు మద్దతు లభిస్తుంది. జీపీఎస్ మ్యాప్ లు, నావిగేషన్ ఫంక్షన్లతో పాటు అనేక ఫీచర్లు దీనిలో ఉన్నాయి. డిజైన్, మన్నిక పరంగా జీబీ5 ప్రో వాచ్ కు వందశాతం మార్కులు పడుతున్నాయి. ఏరో స్పేస్ గ్రేడ్ టైటానియం అల్లాయ్ ఒంపు, నానోక్రిస్టల్ సిరామిక్ బాడీ, సఫ్పైర్ గ్లాస్ స్క్రీన్ ఆకట్టుకుంటున్నాయి. ఐపీ 69కే రేటింగ్ కారణంగా నీరు, దుమ్ము నుంచి పూర్తి రక్షణ లభిస్తుంది. ఏ సమయంలోనైనా చేతికి ధరించి ప్రయాణం చేయవచ్చు. స్మార్ట్ వాచ్ బ్యాటరీ సామర్థ్యం చ్ఛాలా మెరుగ్గా ఉంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 14 రోజులు పనిచేస్తుంది. తరచూ చార్జింగ్ పెట్టుకోవాల్సిన అవసరం అసలు ఉండదు. బ్లూటూత్ కాలింగ్ , టెక్ట్స్ రిప్లయి ఫీచర్లకు మద్దతు లభిస్తుంది. హునావే అనేది సమ్మాచారం, కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ. దీన్ని 1987లో రెన్ జెంగ్ ఫీ స్థాపించారు. చైనాలోని గ్వాంగ్ డాంగ్ లో ఉన్న షెన్ జెన్ లో ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం ఉంది. తొలుత టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ స్వీచ్ లను తయారు చేసేది. కాల క్రమీణా టెలి కమ్యూనికేషన్స్ నెట్ వర్క్ లకు విస్తరించింది. ప్రపంచంలోని 170 దేశాలకు తన ఉత్పత్తులు, సేవలను అందజేస్తుంది.



## నేత్ర, శరీర, అవయవ దానాలకు ముందుకు రండి

### -యువతకు సదాశయ ఫౌండేషన్ పిలుపు

**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 4, నినాదం న్యూస్:** మరణానంతరం కూడా మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అన్నారు.శనివారం రామగుండం టు డివిజన్ లోని మైండ్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు.మరణానంతరము నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవ దానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని కనుక వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలన్నారు.సింగరేణి లో శిక్షణ పొందిన 45 మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓవర్ మెన్లు మహేష్ సతీష్ సదాశయ ఫౌండేషన్ ఎనిమిదవ కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు యోగా టీచర్ బాలన్న పాల్గొన్నారు. నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ,సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, నరహరి అభినందించారు.




### సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో

## జేకేఏ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

**మంథని టౌన్ జనవరి 04 (నినాదం న్యూస్):** హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 31 నుండి జనవరి 1,2,3 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీలలో మంథని కి చెందిన జే కే ఏ షోటో కాన్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు ఇన్స్ట్రక్టర్ కోంద్ర నాగరాజు శనివారం ఒక ప్రకటనలలో తెలిపారు. పెడిపాటి బాబీ వర్మ సీనియర్స్ 60 కేజీల విభాగం లో సిల్వర్ మెడల్, దుల్ గచ్ దేవాన్ష్ బ్రాంజ్ మెడల్ సాధించారు.సీఎం కప్ లో సిల్వర్ మెడల్ సాధించిన బాబీ వర్మకు రూ:15000/ , బ్రాంజ్ మెడల్ సాధించిన దుల్ గుచ్ దేవాన్ష్ 10,000 రూ ల నగదు బహుమతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గెలుపొందిన కరాటే విద్యార్థులను జే కే ఏ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, ఇండియా కోచ్ కీర్తన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, కియో రాష్ట్ర ట్రెజరర్ మల్యాల రామస్వామి, పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కొమురోజ్ శ్రీనివాస్, మారగోని శంకర్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా కరాటే మాస్టర్లు అభినందించారు.



### శ్రీ చైతన్య పాఠశాలలో

## ఘనంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం....!!

**గోదావరిఖని జనవరి 04(నినాదం న్యూస్) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్.ఎఫ్.సి.యల్ టౌన్షిప్ నందుగల శ్రీ చైతన్య పాఠశాలతో స్మార్ట్ లివింగ్ ప్రోగాంలో భాగంగా "బాలికా సంరక్షణ" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ప్ర) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి బాలిక విద్యతో పాటు క్రమశిక్షణ, స్వయం నియంత్రణ, విచక్షణా జ్ఞానం,మానసిక బలం, మంచి అలవాట్లు,ఆలోచనలు, దృఢ సంకల్పం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు వంటివి అలవరుచుకోవాలని అన్నారు. అదే విధంగా చిన్ననాటి నుండి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో, దుష్టశక్తుల నుండి తమను తాము రక్షించుటకొరకై అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను సంప్రదించాలని తెలిపారు. లింగవివక్షను వీడి అందరు సమానమే అనే భావనతో మెలగాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ రవి, ఉదయ్ కుమార్, డీన్ రమేష్, క్యాంపస్ ఇంచార్జ్ నరేంద్ర కుమార్, ప్రశాంతి,సౌజన్య,స్వర్ణలత విద్యార్థులు పాల్గొన్నారు.




### హమాలీ కార్మికులకు నూతన ఒప్పందం ప్రకారం

## కూలి రేట్లను అమలు చేయాలి

**మంథని టౌన్ జనవరి 04 (నినాదం న్యూస్ ):** సివిల్ సప్లై హమాలీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం మంథని పట్టణం లోని సివిల్ సప్లై గోదాం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతులపై కూలి రేట్లను పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒప్పందాన్ని కుదుర్చుకుందని ఆఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలె సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఐటీ,పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని హమాలీ కార్మిక సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోహమాలికార్మికులురామకృష్ణ, రవి, శంకర్,ఇతర హమాలీలు పాల్గొన్నారు.



### ప్రతిమ హాస్పిటల్

## ఉచిత బస్ సేవలు పునః ప్రారంభం

**మంథని టౌన్ జనవరి 04 (నినాదం న్యూస్ )** కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత బస్సు సేవలు పునః ప్రారంభించినట్లు శనివారం తెలిపారు.మంథని, రామగిరి, ఖమాన్పూర్ మండలాల్లోని ప్రజలకు హాస్పటల్ ప్రయాణ సౌకర్యం కోసం ఉచిత బస్సు ప్రయాణం పునః ప్రారంభించామన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆసుపత్రి నిర్వహకులు పేర్కొన్నారు.సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 8 గంటల కు మంథని నుండి కరీంనగర్ వరకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని ప్రజలు వైద్య సేవల నిమిత్తం ఈసౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కొరకుమార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం 9705309496, ఫౌండేషన్ రాజ్ కుమార్ 6281840860. ల ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు అన్నారు.




## నిందితులకు శిక్ష పడటంలో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకం...!!

- కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన సిపి పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్





**గోదావరిఖని జనవరి 04 (నినాదం న్యూస్):** కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకొని మరియు జైల్ అథారిటీస్, గౌరవ కోర్టు స్టాఫ్ మరియు సంబధిత అధికారులతో సమన్వయ%శీ% తో కోర్ట్ లో యందు ప్రవేశపెట్టాలని అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి కోర్టు లైజన్ మరియు కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

**పెద్దపల్లి, జనవరి-04:** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జనరేటర్, పేయింగ్ రూమ్స్,ఏ.ఆర్.టి సెంటర్, ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు చేసామని, వీటిని నిర్మాణాలు పూర్తవుతున్న దృష్ట్యా ఈ సేవలు ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవల వివరాలను తెలుసుకున్న కలెక్టర్ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు జరగాలని,రోగులకు అవసరమైన సర్జరీలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రామగుండం లోని సింగరేణి మెడికల్ కాలేజ్ నిర్వహణకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి,డిసిహెచ్ఓ ఎస్.శ్రీధర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, సింగరేణి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ శ్రీ హర్ష

**సుల్తానాబాద్, జనవరి 04 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాల ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూ చించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సు ల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి మున్సిపాలిటీ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూపట్టణంలో పా రిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించా లని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని,రోడ్లపై ఎక్కడ చెత్తా,చెదారం ప్లాస్టిక్ ఉండడానికి వీలులేదని కలె క్టర్ అన్నారు.పట్టణంలో ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారి శుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజర య్యే విధంగా జాగ్రత్తలు పాటించాలని, వారి పని తీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలి పారు. మున్సిపాలిటీలో పన్నుల వసూలు అసె స్మెంట్ సమీక్షించుకొని 100 శాతం పన్నులు వసూ లు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణ ప్రాంత పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ 97 శాతం పూ ర్తయిందని, పెండింగ్ సర్వే వెంటనే పూర్తి చేయా లని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ అభివృద్ధి వం టి పనులు మార్చి 2025 లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సు ల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీ లించి నిర్మాణంలో ఉన్న తరగతి గదులను త్వర గా పూర్తిచేయాలని,పూర్తి చేసిన వెంటనే పిల్లల ను తరగతి గదులకు తరలించాలని సూచించా రు.సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా డంపిం గ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరి శీలించారు.అనంతరం కాట్నపల్లి గ్రామ పంచాయ తీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ ను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజా పాలనలో ఇంటి కో సం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని క్షేత్రస్థా యిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే జరపాలనిఅధికారులకు సూచించారు.కా ట్నపల్లిగ్రామపంచాయతీలో ఎంపీడీవోలకు అం దించిన ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ ఆప్ పని తీరు పరిశీలించారు.అనంతరం గ్రామంలోని నర్స రీని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటన లో జిల్లా కలెక్టర్ వెంట ము న్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు ,సంబంధిత అధికారులు, తది తరు లు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు
- పట్టణంలోని ప్రధాన కూడలి లను,రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

**సుల్తానాబాద్, జనవరి 04(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ పట్టణాన్ని అ న్ని రంగాల్లో తీర్చిదిద్ది రూపురేఖలు మారుస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ య రమణరావు హామీ ఇచ్చారు.శనివారం సుల్తా నాబాద్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పలు రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పరిశీలించా రు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుల్తానా బాద్ పట్టణంలో ఇప్పటికే రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. స్థా నిక అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రూ.2.70 కోట్లను మంజూరు చేసి రోడ్డు పనులను ప్రారంభి స్తున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణంలో భా గంగా రోడ్డును వెడల్పు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా, ఎంపీడీవో కార్యాలయం చౌరస్తాలను ఐర్లాండ్ న మూనాలో అభివృద్ధి చేయడం జరుగుతుందని, మధ్యలో డివైడర్ నిర్మిస్తామని చెప్పారు. ఇందు కోసం అదనంగా రూ.2.50 కోట్ల నిధులను సమ కూర్చ నున్నట్టు చెప్పారు.అలాగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సుల్తానాబాద్ మున్సి పాలిటీకీ అదనంగా కేటాయించిన రూ.5 కోట్లతో పలుచోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలి పారు. పట్టణంలోని చెరువును రూ.12.50 కోట్ల తో మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేస్తామ న్నారు.పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రూపురేఖలను మార్చడమే తన లక్ష్యమన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో సుల్తానాబాద్ అభివృద్ధి పట్ల పాలకులు సవతి త ల్లి ప్రేమ చూపించారని అన్నారు. దీంతో పట్టణం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. తాను పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రూపు రేఖలు మార్చుతానని ఆయన స్పష్టం చేశారు. రో డ్ల వెడల్పు సహకరించిన ఇండ్ల యజమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్గాజుల లక్ష్మి రాజమ ల్లు,ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ము న్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌ డ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కౌన్సి లర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సుల్తానాబాద్, జనవరి 04 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్క రించాలి అని సిఐటియు జిల్లాకార్యదర్శిఎరవెల్లి ము త్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివా రంతెలంగాణమున్సిపల్ వర్కర్సఅండ్ఎంప్లాయి స్ యూనియన్ సిఐటియుఆధ్వర్యంలో సుల్తానా బాద్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా ని ర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాముఅధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామ ని అన్నారు. అలాగే కనీస వేతనం 26వేల రూపా యలు ఇస్తామని తన ఎన్నికల ప్రణాళికలోపేర్కొం ది.అది నేటి వరకు అమలుకు నోచుకోలేదని అ న్నారు. అదేవిధంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు 3సంవత్సరాల సబ్బు లు, బట్టలు,చెప్పులు,నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సంస్థలకు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం అందడం లేదని, పిఎఫ్ డబ్బులు లోన్ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిం దని ఆయా సంస్థలకు చెల్లించవలసిన డబ్బులు మున్సిపల్ అధికారులు వెంటనే చెల్లించాలని , పెరిగిన వేతనాలఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్, యూనియన్ నాయకు లు రమేష్, మల్లేష్, సురేష్ పాల్గొన్నారు.




### కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కోరుకంటి చందర్



**గోదావరిఖని జనవరి 04 నినాదం న్యూస్ :** బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రివర్యులు కే.టీ.ఆర్ ని శనివారం సిరిసిల్ల లో రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ రామగుండం ఇంచార్జ్ కోరుకంటి చందర్, మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


### అదనపు గదుల పనులను అడ్డుకున్న గ్రామస్తులు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 04 (నినాదం న్యూస్) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని మొగఢ్ ధగడ్ గ్రామం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఐటిడిఏ ఆధ్వర్యంలో రూ.28 లక్షలతో అదనపు గదులు మంజూరయ్యాయి. ఐటీడీఏ నిబంధనల ప్రకారం ఈ పనులను కేవలం గిరిజన మాత్రమే చేయాల్సి ఉంది. పెస నిబంధనలకు విరుద్ధంగా అదనపు గదుల నిర్మాణం పనులను గిరిజ నేతరులకు అప్పగించడంతో గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. పెస చట్టం ప్రకారం తమ గ్రామంలో మంజూరైన ఐటిడిఏ పనులను తామే చేస్తామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో తమను సంప్రదించకుండా ఇతరులకు పనులు అప్పగిస్తే చేయనీయమని స్థానికులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు చరవాణి ద్వారా తెలిపారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే

## పిఆర్‌టియు టీఎస్ లక్ష్యం



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 04 (నినాదం న్యూస్) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పి ఆర్ టి యు టీఎస్ లక్ష్మణ్ ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఉప్పుల నరసింహ చారి అన్నారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు – టిఎస్ క్యాలెండర్ ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయ సంఘం పిఆర్టియుటీఎస్ అన్నారు. సిపిఎస్ రద్దు, జీవో 317 బాధితుల సమస్యను పరిష్కరించడం తో పాటుగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేంత వరకు అలుపెరుగని పోరాటం చేస్తుందని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు విశ్రమించేది లేదని తెలిపారు. త్వరలోనే పెండింగ్ బిల్లులతో పాటుగా నాలుగు పెండింగ్ డీఏ లు మరియు మెరుగైన వేతన సవరణ సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పి ఆర్ టి యు టిఎస్ రాష్ట్ర సహాధ్యక్షులు నారాయణ సింగ్, కౌటాల మండల అధ్యక్ష కార్యదర్శులు ఏం.ఎల్. రాజు, సీహెచ్. గణపతి, నాయకులు పురుషోత్తం, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు సంధ్యారాణి, సత్యనారాయణ పాల్గొన్నారు.





# సమస్యల వెలికితీతలో నినాదం సవ్యసాచి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అనతికాలంలో అందరి మన్ననలు
- రామగుండం సీపీ ఎం శ్రీనివాస్

**పెద్దపల్లి/గోదావరిఖని జనవరి 4(నినాదం):** ప్రజాసమస్యల్ని వెలికితీయటంలో నినాదం దినపత్రిక ఓ సవ్యసాచి పాత్రపోషిస్తోందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా నినాదం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ యంత్రాంగానికి ,ప్రజలకు మధ్య నినాదం సమన్వయకర్తగా పనిచేస్తోందన్నారు. ఇదే ఒరవడికొనసాగించాలని ఆయన సూచించారు. నినాదం దినపత్రిక అనతికాలంలోనే అందరి మన్ననలు పొందిందని, వార్తలు వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఉంటున్నాయని రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ప్రశంసించారు. మీడియా విధుల్లో సామాజిక, వృత్తిపరమైన బాధ్యత పాటించాలని సిపి సూచించారు. అంతకు ముందు కమిషనరేట్ లోని తన చాంబర్ లో నినాదం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో గోదావరిఖని, మంథని ఆర్సీ ఇంచార్జిలు రవికుమార్ పూసాల, హరీష్, విలేకరులు రాంబాబు, మంద శ్రీనివాస్, అశోక్ తదితరులు ఉన్నారు.

# ప్రజా చైతన్యానికి నినాదం నాంది కావాలి

- క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం న్యూస్) :** నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల్లో ఆదరణ పొందిన పత్రికగా నినాదం ముందు వరుసలో ఉండాలని, ఇదే ఒరవడితో ప్రజల్లో చైతన్యం తేవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఆకాంక్షించారు. శనివారం హుజూరాబాద్ ఏసిపి కార్యాలయంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సమక్షంలో ఆయన నినాదం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో నినాదం దినపత్రిక నికార్సైన వార్తలు అందిస్తూ ప్రజలను ఆలోచింప చేసే విధంగా ముందుకు సాగుతున్నదన్నారు. ఉన్నత విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వెలికి తీసే విధంగా జర్నలిస్టులు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. నినాదం దినపత్రిక క్యాలెండర్ అద్భుతంగా ఉందని ఆయన కితాబు ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పత్రికలు పనిచేయాలని పత్రికలో వార్త వస్తే అది నిజం అనే విధంగా ఉండాలని ఆ విధంగా వార్తలు ప్రచురిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను నిర్భయంగా రాసేది నినాదమే

- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పత్రికలు పనిచేయాలి
- 'నినాదం' క్యాలెండర్ ఆవిష్కరణలో వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జనవరి 4 (నినాదం న్యూస్) :** సమాజంలో జరుగుతున్న అవినీతిపై అన్యాయాలపై ఎప్పటికప్పుడు వినూత్న రీతిలో కథనాలను అందించి ప్రజల మన్ననలను నినాదం దినపత్రిక పొందుతున్నదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. గత 27 సంవత్సరాలుగా నినాదం దినపత్రిక నికార్సైన వార్తలను రాస్తూ ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ముందుకు కొనసాగడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పత్రికలు పనిచేయాలని , వార్తలు రాసేముందు నిజ నిజాలు తెలుసుకోవాలని, జర్నలిజం విలువలను కాపాడాలని ఆయన సూచించారు. నినాదం దినపత్రిక పై ప్రజల్లో ఒక నమ్మకం ఉన్నదని, నినాదం దినపత్రికలో ఏదైనా కథనం వస్తే దానిపై ప్రజలు చర్చించుకునే విధంగా ఉంటుందని




ఈ విధంగా పత్రికను నడుపుతున్న యజమాన్యానికి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో ఒక పత్రికను నడపాలంటే ఎంతో కష్టతరమని అలాంటి పరిస్థితుల్లో కూడా ప్రతినిత్యం పేపర్ ను ప్రింట్ చేసి ప్రజలకు అందించడం గొప్ప విషయమని ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా మంచి కథనాలను అందించాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం క్యాలెండర్ ను ఆవిష్కరించి నినాదం దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు ఇంగిలే రామారావు, జమ్మికుంట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, కౌరు సుగుణాకర్ రెడ్డి ప్రజాతంత్ర దినపత్రిక జర్నలిస్ట్ రఘుబాబు, సీనియర్ పాత్రికేయులు దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డి రాజు పంజాల అజయ్ లింగంపల్లి లింగారావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన
# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి



**చౌటుప్పల్, జనవరి4 (నినాదం న్యూస్):** 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శ్యైలజ- భాస్కర్ ముద్రించిన 2025 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్)ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు మంచిగా పండాలని నియోజకవర్గంలోని ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండాలని గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు మూసివేసే విధంగా ప్రజలలో చ్యెతన్యం తేవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శ్యైలజ, సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురుస్వామి ,నాయకులు కాసోజు లింగాచారి ,గుర్రం వెంకటేశం ,కాసోజు గోవర్ధనచారి, సుక్క సుదర్శన్ ,ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్

## లడ్డూ తింటున్న ఫొటోలు వైరల్



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళ్తుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# బ్రిటీష్ అవార్డులకు భారతీయ సినిమా




భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వహాకులు. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

# హృతిక్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్..!



ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

## ఎటెల్లాలో అర్థం కాక..
# రుక్మిణి వసంత్



కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే 'కాంతార-2'కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ వార్త కర్ణాటక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది.

# త్రివిక్రమ్‌తో తరువాత ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?



పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్ : మీనాక్షి చౌదరి



'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.

# నాకు మీ సపోర్టు కావాలి

## : అగ్ర నిర్మాత నాగవంశీ



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహారాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకొచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్వీట్ వైరల్‌గా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741